






నేడే డ్రోన్ షో

పున్నమిఘాట్‌కు చేరిన 5,500 డ్రోన్లు

సాయంత్రం 7 గంటల తర్వాత షో

- 4 గంటల నుంచే వివిధ కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న లేజర్ బీమ్ షో
- మ్యూజిక్ బ్యాండ్, బాణాసంచా హంగామా
- ప్రవేశం ఉచితం.. రేపు కూడా కొనసాగింపు



ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న డ్రోన్ షోకు వేళైంది. మంగళవారం సాయంత్రం పున్నమిఘాట్‌లో ఈ షో ప్రారంభంకానుంది. మొత్తం ఏడు థీమ్ చిత్రాలను డ్రోన్ల ద్వారా ప్రదర్శిస్తారు. విమానయానం.. తద్వారా డ్రోన్లయానానికి పితామహుడిగా రైట్ బ్రదర్స్ చిత్రాన్ని ముందుగా ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత భారీ బోయింగ్ విమానం, డ్రోన్, రాజధాని అమరావతిని స్మరించేలా ధ్యానబుద్ధుడు, గ్లోబ్ చిత్రాలను ప్రదర్శిస్తారు. జాతీయ జెండాతో పాటు ఐసీఏవో లోగోను ఆవిష్కరిస్తారు. మొత్తం 5,500 డ్రోన్లతో ఆకాశంలో ఈ సప్తవర్ణ చిత్రాలు ఆవిష్కృతమవుతాయి. దాదాపు అరగంట పాటు షో జరుగుతుంది. ప్రత్యేకంగా అమర్చిన ఎల్ఈడీ లైట్ల ద్వారా వీటిని ఆవిష్కరిస్తారు. ఈ చిత్రాలన్నీ వరుస క్రమంలో చక్కగా కనిపించటానికి డ్రోన్లను ఆయా స్థానాల్లో నిలబెట్టేందుకు కంప్యూటర్ ప్రోగ్రామింగ్ దోహదపడుతుంది. ఇందులో భాగంగా సోమవారం డ్రోన్లన్నింటినీ సిద్ధం చేసుకున్నారు. ఈ ప్రదర్శన మంగళవారం రాత్రి 7 గంటల తర్వాత మొదలవుతుంది. సాయంత్రం 4 గంటల నుంచి బబ్బూరి గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ముంబయి డ్యాన్సర్లు ప్రదర్శించే డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అవి పూర్తికాగానే లేజర్ బీమ్ షో ఉంటుంది. ఈ ప్రదర్శన దాదాపు అరగంట సాగుతుంది. అలాగే, వీనులవిందైన సంగీతం వీక్షకులను కట్టిపడేస్తుంది. చివరిగా బాణాసంచా పేలుళ్లు ప్రదర్శనలో హైలైట్‌గా నిలుస్తాయి.

- (ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జాతీయ పతాక రూపశిల్పికి సముచిత గౌరవం

మచిలీపట్నం వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు

జీవో ఎంఎస్ నంబరు 132ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు కూటమి ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించింది. సీఎం చంద్రబాబు చొరవతో మచిలీపట్నం మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబరు 132ను సోమవారం జారీ చేసింది. ఈ నెల 2న మచిలీపట్నం వచ్చిన ముఖ్యమంత్రిని బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి కలిసి మచిలీపట్నం మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెట్టాలని అభ్యర్థించారు. ఆయన అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై జిల్లావ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఇన్నాళ్లకు జాతీయ నేతకు సముచిత స్థానం లభించింది.

- బందరు జాతీయ కళాశాల అధ్యాపకుడిగా పనిచేసి పింగళి
- మహాత్మాగాంధీ సూచనలతో జాతీయ పతాకానికి రూపకల్పన
- ఇటీవల బందరు వచ్చిన సీఎం దృష్టికి 'పింగళి' విషయం తీసుకెళ్లిన ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం మెడికల్ కళాశాల. (ఇన్‌సెట్)లో పింగళి వెంకయ్య

(మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి) పింగళి హనుమంతరాయుడు, వెంకటరత్నం దంపతులకు 1878 ఆగస్టు 2న భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మించారు. చల్లపల్లి మండలం యార్లగడ్డ, మొవ్వ మండలం భట్లపెనుమర్రు, మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలో ఆయన బాల్యం, విద్యాభ్యాసం కొనసాగింది. భట్లపెనుమర్రులో ప్రాథమిక విద్యను, మచిలీపట్నం హిందూ హైస్కూలులో ప్రాథమికోన్నత విద్యను పింగళి అభ్యసించారు. పామర్రు గ్రామ కరణం కుమార్తె రుక్మిణమ్మను పింగళి వివాహం చేసుకున్నారు. ఉన్నతవిద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పింగళి 19వ ఏట సైన్యంలో చేరేందుకు ముంబై వెళ్లారు. అప్పట్లో జరిగిన బోయర్ యుద్ధంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ జాతిపిత మహాత్మాగాంధీని కలుసుకున్నారు. చదువుకోవాలనే అభిలాషతో ఆయన లాహోర్‌లోని డీఏవీ కళాశాలలో చేరారు. అక్కడ ఇంగ్లీష్, జపాన్, సంస్కృతం, ఉర్దూ భాషలను నేర్చుకుని వాటిపై పట్టు సాధించారు. జపాన్ భాషలో ఆయన అనర్గళంగా మాట్లాడేవారు. తనకు జపాన్ భాష నేర్పిన ప్రొఫెసర్ గోటేకు తెలుగుభాషను వెంకయ్య నేర్పించారు. మచిలీపట్నంలోని ఆంధ్రా జాతీయ కళాశాలలో వెంకయ్య అధ్యాపకుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు పనిచేశారు. వ్యవసాయంపైనా పింగళికి మక్కువ ఎక్కువ. 1909లో ఏలూరులో జరిగిన వ్యవసాయ పరిశోధనా ప్రదర్శనలో పింగళి ప్రతిభను గుర్తించి ఆయనకు బంగారు పతకాన్ని బహూకరించారు. పింగళి వ్యవసాయంలో చేసిన పరిశోధనలు గుర్తించిన బ్రిటీష్ ప్రభుత్వం రాయల్ అగ్రికల్చర్ సొసైటీలో ఆయనకు సభ్యత్వమిచ్చి గౌరవించింది.

మహాత్మాగాంధీకి జాతీయ పతాకం ఆవశ్యకత తెలిపి మరీ..

మహాత్మాగాంధీ పిలుపు మేరకు జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో - మిగతా 6లో

ఒక ఆశయం నెరవేరింది



మచిలీపట్నం మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరును పెడుతూ ఉత్తర్వులు జారీ చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు. గత ప్రభుత్వం హయాంలో మెడికల్ కళాశాలకు పింగళి పేరు పెట్టాలని పలుమార్లు కోరినా, అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఇటీవల మచిలీపట్నం వచ్చిన ముఖ్యమంత్రి వద్ద పింగళి పేరును మెడికల్ కళాశాలకు పెట్టాలని ప్రతిపాదన చేశా. వెంటనే స్పందించిన సీఎం ఉత్తర్వులు జారీ చేయించారు. పింగళికి అత్యున్నత గౌరవం లభించేలా సీఎం చంద్రబాబు చొరవ తీసుకోవడం ఆనందంగా ఉంది. ఒక ఆశయాన్ని సాధించగలిగాను. భోగరాజు స్మారక భవన నిర్మాణం చేయడం ద్వారా రెండో ఆశయ సాధనకు స్థానికంగా ఉన్న రాజకీయ శక్తులు అడ్డుపడుతున్నాయి. అయినా సాధిస్తానన్న నమ్మకం ఉంది.

- వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం ఎంపీ



పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎస్పీ గంగాధర్‌రావు, జనసేన నేత బండి రామకృష్ణ తదితరులు

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం



అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్థూపం వద్ద మంత్రి రవీంద్ర ఎస్పీ ఆర్.గంగాధర్‌రావుతో కలిసి పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖను బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో కొంత మంది పోలీస్ అధికారులు రాష్ట్రం పరువును దిగజార్చారన్నారు. పోలీసులు ధైర్యంగా తలెత్తుకుని తిరిగేలా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. మత్తు పదార్థాలు, మహిళలను వేధించే విషయాల్లో కఠినంగా వ్యవహరి ంచాలని కోరారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఈ ఏడాది విధి నిర్వహణలో 210 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో కృష్ణాజిల్లాకు చెందిన 10 మంది ఉన్నారన్నారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా పోలీసు సంక్షేమ నిధికి మంత్రి రవీంద్ర రూ.50 వేలు విరాళం ఇచ్చారు. కృష్ణాజిల్లాలోని పోలీస్ అమరవీరులకు చెందిన పది కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎస్‌డీవీ ప్రసాద్, డీఆర్వో కె.చంద్రశేఖర్, ఆర్డీవో కె.స్వాతి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ మచిలీపట్నం నగరంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీ టాకీసు సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు.

మీకోసం అర్జీలు పరిష్కరించండి

6లో

గణపవరంలో ఇసుక దొంగలు!



పెరుగుతున్న వరద

- ప్రకాశం బ్యారేజీకి 2.28 లక్షల క్యూసెక్కుల రాక
- మంగళవారం తగ్గనున్న వరద ఇన్‌ఫ్లో

విజయవాడ, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : ప్రకాశం బ్యారేజీకి వరద పెరుగుతోంది. ఎగువ నుంచి 2,28,328 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. దీంతో బ్యారేజ్ 70 గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల ప్రాజెక్టు నుంచి 1.80 లక్షల క్యూసెక్కులు, పాలేరు నుంచి 510 క్యూసెక్కులు, కీసర నుంచి 58,600 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఈ నీటి నుంచి కేఈ ప్రధాన కాల్వకు 5,309, కేడబ్ల్యూ కాల్వకు 2,519 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. సోమవారం రాత్రి వరద తగ్గుముఖం పట్టడంతో మంగళవారం ఇన్‌ఫ్లో తగ్గే అవకాశాలు ఉన్నాయి.

స్టాక్స్ క్రేజ్!

8లో

ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీగా పెరిగిన స్టాక్ ఇన్వెస్టర్లు

రెవెన్యూపై కన్ను

గుడివాడ మున్సిపాల్టీలో ఆర్ఐ పోస్టుకు పోటాపోటీ



గుడివాడ పురపాలక సంఘం

గుడివాడ మున్సిపాల్టీలో కాసుల వర్షం కురిపించే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టుకు ఇద్దరు ఉద్యోగులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. రాజకీయ నేతల అండదండలతో ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. బీజేపీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నేతల సిఫారసులతో మళ్లీ ఇక్కడికి వచ్చిన వీరిపై అవినీతి ఆరోపణలు ఉండటంతో కొత్తవారికి బాధ్యతలు అప్పగిస్తే మంచిదన్న ఆలోచన కూటమి నేతల నుంచి వ్యక్తమవుతోంది.

- అవినీతి ఆరోపణలున్న ఇద్దరు ఉద్యోగుల పైరవీలు
- బీజేపీ ఎమ్మెల్యే, జనసేన నేతల సిఫారసులతో ఇక్కడికి..
- కొత్త వారికి ఇస్తే మంచిదంటున్న కూటమి నేతలు

ఆంధ్రజ్యోతి-గుడివాడ : పురపాలక సంఘంలో పన్ను వసూలు, కొత్తగా పన్నులు విధించడం, ఖాళీస్థలాల నుంచి పన్నులు రాబట్టడం, మ్యుటేషన్‌లు, మున్సిపల్ దుకాణాల లీజులు, మార్కెట్ ఆశీలు, లీజులు, వాల్యూయేషన్ సర్టిఫికేట్‌ల జారీ వంటి ఆర్థికపరమైన వ్యవహారాలన్నీ రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్ కనుసన్నల్లోనే జరుగుతాయి. అందుకే 'రెవెన్యూ'లో కీలకమైన ఈ సీటుపై అందరి కన్ను ఉంటుంది. ఒక్కసారి పోస్టింగ్ దక్కించుకుంటే చాలు ఆర్థికంగా వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదనే భావనతో మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

రికార్డులు కాల్చేసిన చరిత్ర ఒకరిది!

ఆర్ఐ పోస్టుకు పోటీ పడుతున్న ఉద్యోగుల్లో ఒకరు గతంలో రెవెన్యూ విభాగంలో పని చేసిన కాలంలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని, దానిని కప్పిపుచ్చుకునేందుకు సదరు ఉద్యోగి అప్పట్లో ఏకంగా రెవెన్యూ రికార్డులను షార్ట్‌సర్క్యూట్ పేరుతో కాల్చేసినట్టు ఆ కార్యాలయ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం సాగింది. పబ్లిక్ హెల్త్ విభాగంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసి విధులకు హాజరుకాని కొందరు ఉద్యోగుల పేరు మీద ఎనిమిది నెలల జీతాలు తన సొంత ఖాతాలోకి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పటి మున్సిపల్ కమిషనర్ శామ్యూల్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు సదరు ఉద్యోగికి ఎనిమిది ఇంక్రిమెంట్‌లను కట్ చేసి చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ఈ-సేవాలో జరిగిన నిధుల మళ్లింపులో కూడా సదరు ఉద్యోగి పాత్ర స్పష్టంగా ఉందని ప్రచారం సాగింది. ఈ క్రమంలోనే అప్పటి మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు సదరు ఉద్యోగి గుడివాడ రాకూడదని పట్టుపట్టారు. బలవంతంగా వేరే మున్సిపాల్టీకి బదిలీ చేయించారు. కూటమి ప్రభుత్వం రావడంతో బీజేపీ ఎమ్మెల్యే సిఫారసుతో తిరిగి గుడివాడ మున్సిపాల్టీకి బదిలీపై వచ్చి ఆర్.ఐ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

మాజీ మంత్రికి నమ్మినబంటు మరొకరు!

ఆర్ఐ పోస్టుకు పోటీ పడుతున్న ఉద్యోగుల్లో మరొకరు మాజీ మంత్రి కొడాలి నాని, ఆయన ముఖ్య అనుచరుడు శశిలకు నమ్మినబంటుగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ పాలనలో వారు చెప్పిందే తడవుగా ఆనాడు టిడ్కో లబ్ధిదారుల జాబితాలో సుమారు 1600 మంది లబ్ధిదారుల పేర్లను మార్చి స్వామిభక్తి చాటుకున్నారు. ఆనాడు కీలకమైన టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసిన మున్సిపల్ ఉద్యోగి, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌లు ప్లాట్‌ను బట్టి అర్హత లేని లబ్ధిదారుల నుంచి రూ.1.50 లక్షల నుంచి రూ.3లక్షల వరకు వసూలు చేసి వైసీపీ - మిగతా 6లో

నీటి సంఘాల ఎన్నికలకు మోగిన నగారా

- షెడ్యూల్ విడుదల చేసిన జలవనరుల శాఖ
- ఉమ్మడి జిల్లాలో ఎన్ఎస్‌పీ కింద 17 డీసీలు, 106 నీటి వినియోగ సంఘాలు
- డెల్టాలో 32 డీసీలు, 220 నీటి సంఘాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : జిల్లాలో నీటి సంఘాల ఎన్నికలకు నగారా మోగింది. నవంబరు 20న నోటిఫికేషన్ వెలువడనుంది. దీనికి ముందు ఓటర్ల జాబితా సవరణలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు 29 రోజుల షెడ్యూల్‌ను జలవనరుల శాఖ విడుదల చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సాగు నీటి సంఘాలను నిర్వీర్యం చేసింది. సాగునీటి సంఘాలు, ప్రాజెక్టు కమిటీ పదవీకాలం ముగిసిన తర్వాత వాటి గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమవ్వడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఉమ్మడి కృష్ణాజిల్లా సాగు నీటి పరంగా రెండు విధాలుగా ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ పరిధి మేజర్ ఇరిగేషన్‌గా ఉంది. ప్రకాశం బ్యారేజ్ దిగువ నుంచి ఉన్న ప్రాంతం డెల్టాగా ఉంది. ఇప్పుడు ఈ రెండింటిలో ఎన్నికల హడావుడి మొదలైంది. ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ పరిధిలో 3.62 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, దీని కింద 17 డిస్ట్రిబ్యూషన్ కమిటీ(డీసీ)లు, 106 సాగునీటి సంఘాలు - మిగతా 6లో

సాధారణ స్థితికి భవానీ ద్వీపం

- ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వ సాయం కోరతా
- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ

8లో

బెజవాడ నగరంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యపై పోలీస్ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణకు సాంతిక పరిజ్ఞానంతో ప్రత్యేక డ్రోన్‌లను వినియోగించనున్నారు. ట్రాఫిక్ జంక్షన్లుగా ఉన్న బెంజ్‌సర్కిల్, రామవరప్పాడురింగ్, వారధి, ప్రకాశం బ్యారేజ్, పీఎన్‌బీఎస్, గొల్లపూడి వైజంక్షన్ వంటి ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా రహదారులపై ట్రాఫిక్ వాస్తవ పరిస్థితిని గూగుల్ మ్యాప్ ద్వారా గమనిస్తు డ్రోన్లను ఎంజీ రోడ్డులో ఉన్న ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు.

ట్రాఫిక్ అస్త్రం!

- నియంత్రణకు ప్రత్యేక యాప్‌ను రూపొందించిన కాప్స్
- గూగుల్ మ్యాప్ ద్వారా అప్‌డేట్స్
- కీలక ప్రాంతాల్లో డ్రోన్లతో ప్రత్యేక వీక్షణ
- అప్పటికప్పుడు వ్యూహాత్మక ప్రణాళికలు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్క్రూబ్రిడ్జి వైపు నుంచి బందరు రోడ్డులోకి వాహనాలు వెళ్లాల్సి ఉంది. ఈ వాహనాలన్నీ బెంజ్ సర్కిల్ వద్ద రెడ్‌సిగ్నల్ పడటంతో ఆగిపోయాయి. తర్వాత కాసేపటికి గ్రీన్‌సిగ్నల్ పడింది. సరిగ్గా ఆ వాహనాలు జంక్షన్ వద్దకు వచ్చేసరికి మళ్లీ రెడ్‌సిగ్నల్ పడింది. మళ్లీ గ్రీన్‌సిగ్నల్ పడే వరకు ఆ వాహనాలు కూడలి వద్ద ఆగిపోయాయి.

● ఎంజీ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్ వైపు ట్రాఫిక్ కొన్నిసెకన్ల వ్యత్యాసంతో కదులుతోంది. ఆ తర్వాత నిర్మలా కాన్వెంట్ జంక్షన్ వంతు వస్తుంది. ఆ తర్వాత స్క్రూబ్రిడ్జి వైపు ట్రాఫిక్‌ను వదులుతారు. ఒక వైపున ఉన్న ట్రాఫిక్ మొత్తం క్లియరయ్యే వరకు మిగిలిన అన్ని వైపులా ట్రాఫిక్‌ను నిలుపుదల చేస్తారు. సిగ్నల్స్‌తో పనిలేకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తే కనిపిస్తున్న సమస్య ఇది.

● విజయవాడ నుంచి గుంటూరుకు వెళ్లాలంటే వారధి ఎక్కాలి. ఒక్కోసారి వారధిపై ఏదో ఒక వాహనం బ్రేక్‌డౌన్ అవుతోంది. ఫలితంగా జాతీయ రహదారిపై వాహనాలన్నీ ఆగిపోతున్నాయి. ఈ ప్రభావం స్క్రూబ్రిడ్జి వరకు పడుతోంది.

● నగరంలో కీలకప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ సమస్య ఇది. వాస్తవానికి ట్రాఫిక్ సమస్య విజయవాడను సతమతం చేస్తోంది. వాహనాల సంఖ్య పెరుగుతున్నంత వేగంగా ఇక్కడ సదుపాయాలు మెరుగుపడడం లేదు. విజయవాడలో ట్రాఫిక్ ప్రధానమైన సమస్యగా ఉందని ఇక్కడికి వచ్చిన ప్రతి పోలీసు కమిషనర్ అంగీకరిస్తున్నారు. ఆ అధికారులు ట్రాఫిక్‌ను గాడిలో పెట్టడానికి ఏదోఒక ప్రయత్నం చేసే లోపు దానికి బ్రేక్‌లు పడుతున్నాయి. నగరంలో ఏటీఎంఎస్ (అడాప్టివ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం) ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఈ లోపు ఎంతోకొంత మేరకు ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనదారుల ఇం'ధనాన్ని' ఆదా చేసుకునేలా చేయాలని పోలీసు అధికారులు భావించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో రహదారులపై వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అస్త్రం యాప్‌ను తీసుకొచ్చారు. ఆ సమయంలో ఈ యాప్ ద్వారా చాలావరకు ట్రాఫిక్ నియంత్రణ జరగడంతో దాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు.

గూగుల్ మ్యాప్స్‌ను జతచేసి..

నగరంలో ట్రాఫిక్ రద్దీ, అప్‌డేట్ కోసం అనేక యాప్‌లున్నాయి. ఎక్కువమంది వాహనదారులు గూగుల్ మ్యాప్స్‌ను ఉపయోగిస్తారు. పోలీసులు తయారు చేయించిన అస్త్రం యాప్‌ను గూగుల్ మ్యాప్‌కు అనుసంధానం చేశారు. ఈ మ్యాప్‌లో చూపించిన ట్రాఫిక్ రద్దీని యాప్ ట్రాఫిక్ పోలీసులకు చూపిస్తుంది. అంతేగాకుండా కీలక సమయాల్లో, కీలకమైన జంక్షన్లుగా ఉన్న బెంజ్‌సర్కిల్, రామవరప్పాడురింగ్, వారధి, ప్రకాశం బ్యారేజ్, పీఎన్‌బీఎస్, గొల్లపూడి వైజంక్షన్ వంటి ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా రహదారులపై ట్రాఫిక్ వాస్తవ పరిస్థితిని గమనిస్తున్నారు. ఈ డ్రోన్లను ఎంజీ రోడ్డులో ఉన్న ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ఇక్కడున్న వీడియోవాల్‌పై ట్రాఫిక్ ఎంత దూరంలో ఆగిందో తెలుస్తుంది. మ్యాప్స్ ద్వారా తీసుకున్న సమాచారం జంక్షన్ ట్రాఫిక్ ఎన్నిమీటర్ల దూరంలో ఆగిపోయిందో అలర్ట్ ఇస్తుంది. దీంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆయా కూడళ్లలో ఇన్‌స్పెక్టర్లకు వైర్‌లెస్ సెట్‌లో సమాచారం చేరవేస్తున్నారు. అప్పటికప్పుడు ట్రాఫిక్ తక్కువగా ఉన్న రహదారులను గుర్తించి వాటిలోకి వాహనాలను మళ్లిస్తున్నారు. ట్రాఫిక్ తక్కువగా ఉన్న రహదారులపై వాహనాలను నిలుపుదల చేసి, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న రహదారులకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణతోపాటు వాహనదారులు ట్రాఫిక్‌లో ఎక్కువసేపు చిక్కుకుని ఉండకుండా ఉండేందుకు అస్త్రం బాగా ఉపయోగపడుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. నగరంలో కొత్త సిగ్నల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చేవరకు అస్త్రం సేవలను వినియోగించుకునే యోచనలో అధికారులు ఉన్నారు.

గణపవరంలో ఇసుక దొంగలు!

- గణపతిగట్టు వద్ద గుట్టలు పోసి అక్రమ రవాణా
- లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలింపు
- లారీ ఇసుకను రూ.30వేలకు విక్రయం
- ఉచిత పథకానికి తూట్లు పొడుస్తున్న మాఫియా
- గ్రామ అధ్యక్షుడు దురుసు ప్రవర్తనపై వీఆర్వో ఫిర్యాదు



గణపవరం గణపతి గట్టు వద్ద గుట్టలుగా ఇసుక

మైలవరంరూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రకటిస్తే.. కొంతమంది అక్రమార్కులు దానికి తూట్లు పొడుస్తున్నారు. గణపవరంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. పదుల సంఖ్యలలో ట్రాక్టర్‌లతో యథేచ్ఛగా ఇసుకను నిల్వచేస్తు పక్క రాష్ట్రానికి అక్రమంగా తరలించి సొమ్ముచేసుకుంటోంది. వారం రోజులుగా జి.కొండూరు మండలం చిన నందిగామ సమీపంలో ఉన్న బుడమేరు వాగు నుంచి కోడూరు మీదుగా ఇసుకను పట్టపగలే గణపవరం గ్రామ సమీపంలోని గణపతి గట్టు వద్ద గుట్టలుగా నిల్వచేస్తున్నారు. అనంతరం రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు పూనుకుంటున్నారు. ఒక్కో టిప్పర్ రూ. 30వేలవరకు విక్రయిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇసుక అక్రమ నిల్వలను గుర్తించి మాఫియాపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లు

దీనిపై తహసీల్దార్ బాలకృష్ణారెడ్డిని వివరణ కోరగా గణపతి గట్టు సమీపంలో ఇసుకను భారీఎత్తున నిల్వ చేసినట్టు సమాచారం వచ్చిందని, నలుగురు వీఆర్వోలను సంఘటనా స్థలానికి పంపి ఇసుకను సీజ్ చేసినట్టు చెప్పారు. ఎవరూ తరలించకుండా వీఆర్వోలను కాపలా ఉంచినట్టు చెప్పారు.

వీఆర్వోతో టీడీపీ నేత వాగ్వాదం

గణపతిగట్టు వద్ద వీఆర్వో స్రవంతితో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఉమ్మా రమణారెడ్డి కొంత మంది ట్రాక్టర్ డ్రైవర్లను వెంటేసుకొచ్చి వాగ్వాదానికి దిగారు. ఇసుకను తన ఇంటి నిర్మాణం కోసం నిల్వ చేసుకున్నానని, సీజ్‌చేసే హక్కు మీకు ఎవరిచ్చారని ఆమెను ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగినట్టు సమాచారం. విషయం తెలుసుకున్న మైలవరం ఎస్సై సుధాకర్ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. వీఆర్వో స్రవంతి ఆదివారం రాత్రి మైలవరం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు.

వెల్లటూరులో ఇసుక దందా!

- అక్రమ రవాణాపై రెండు వర్గాల ఘర్షణ
- పలువురికి గాయాలు, పరస్పర కేసుల నమోదు





ఘర్షణ పడుతున్న ఇరు వర్గాలు, తీవ్ర గాయాలతో రామారావు

జి.కొండూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ తరలింపు రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. గ్రామంలో తానుండగా ఇసుకను అక్రమంగా తోలుకోనివ్వనని వెల్లటూరు శివారు భీమరవప్పాడు గ్రామానికి చెందిన మొండితోక గోపాలరావు సీతారాంపురం గ్రామానికి చెందిన ఆకుల రామారావును హెచ్చరించాడు. ఎలా తోలుకోనివ్వవో చూస్తా.. అని రామారావు ఘర్షణకు దిగడంతో రెండు వర్గాలు సోమవారం భీమవరప్పాడు గ్రామం వద్ద బుడమేరు సమీపంలో నెత్తురోడేలా కొట్టుకున్నాయి. ఈక్రమంలో మొండితోక గోపాలరావు ఇటుకరాయితో ఆకుల రామారావు తలపై బలంగా కొట్టడంతో తలపగిలింది. తనను గజ్జల్లో తన్నడంతో బీర్జాలు వాశాయని గోపాలరావు పోలీసులను ఫిర్యాదు చేశాడు. రామారావును చికిత్స నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. గోపాలరావు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాడు. పరస్పర ఫిర్యాదుల మేరకు రెండు వర్గాల్లో 10 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కె.సతీష్‌కుమార్ తెలిపారు.



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్వో చంద్రశేఖరరావు, అధికారులు

మీకోసం అర్జీలు పరిష్కరించండి

మచిలీపట్నం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కారవేదిక(మీకోసం) కార్యక్రమంలో ప్రజలనుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని డీఆర్వో కె.చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆర్డీవో కె.స్వాతి, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవితో కలిసి ప్రజలనుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి వచ్చిన 150మంది వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, సమాచారహక్కుచట్టం ద్వారా ఎవరైనా వివరాలు కోరితే నిర్ణీత గడువులోగా ఇవ్వాలన్నారు. త్వరలో ఈ-ఆఫీస్‌ద్వారా పరిపాలన కొనసాగుతుందని, ఈ అంశంపై పర్యవేక్షణ చేసేందుకు జేసీని నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించిందన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలను జేసీ త్వరలో తెలియజేస్తారన్నారు. జిల్లా అధికారులకు గృహనిర్మాణ పథకం కింద ప్రైవేట్ భూములు సేకరించేందుకు అడ్‌హక్ కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వస్తున్న మీకోసం అర్జీలను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులకు పంపిన అర్జీలను పూర్తిగా పరిశీలించి, వివరాలను కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో పార్వతి, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ సృజన, డీఈవో తాహెరాసుల్తానా, డీఎంఅండ్‌హెచ్‌వో గీతాభాయి, డీసీహెచ్‌ఎస్ శ్రావణ్‌కుమార్, వ్యవసాయశాఖ జేడీ పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.



ఆర్డీవో స్వాతికి ఓటరు నమోదు ఫారం అందజేస్తున్న జేసీ గీతాంజలి శర్మ

నవంబరు 6లోగా ఓటు నమోదు చేసుకోండి : జేసీ

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటరుగా నవంబరు 6వతేదీలోగా గ్యాడ్యుయేట్‌లు తమ పేర్లను ఆన్‌లైన్‌లో కాని, ఆఫ్‌లైన్‌లో కాని నమోదు చేయించువాలని జేసీ గీతాంజలి శర్మ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో ఓటర్ల నమోదుకు ప్రత్యేక కౌంటర్‌ను ఆర్డీవో కె.స్వాతి ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్‌లో జేసీ గీతాంజలి శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఫారం 18ని పూర్తిచేసి ఆర్డీవోకు అందచేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి త్వరలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇందుకోసం త్వరలో ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పట్టభద్రులైన ప్రభుత్వ ఉద్యోగులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. డిగ్రీ, డిప్లమో ధృవీకరణపత్రం ఫోటోస్టాట్‌లు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు ఫోటోస్టాట్‌లు ఓటరు నమోదు పత్రానికి జతచేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్, ఆర్డీవో కార్యాలయాల్లో ఫారాలు అందజేస్తారన్నారు. కళాశాలల్లో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టభద్రులై మూడేళ్లు దాటిన వారందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కెఆర్‌ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డీవో స్వాతి, డ్వామా పీడీ శివప్రసాద్, డీఎస్వో పార్వతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సుజన, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పద్మావతి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి చిననరసింహులు, జిల్లా మత్స్యశాఖాధికారి చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారి షాహిద్‌బాబు, డీఈవో తాహెరా సుల్తానా, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన సీహెచ్‌వోలు

- సమస్యల పరిష్కారానికి ధర్నా
- వైసీపీ హయాంలో పేరుకుపోయిన సమస్యలు



ధర్నాకు అధిక సంఖ్యలో హాజరైన సీహెచ్‌వోలు

విజయవాడ(ధర్నాచౌక్), అక్టోబర్ 21 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో వైద్య సేవలందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సీహెచ్‌వో)లు రోడ్డెక్కారు. స్థానిక ధర్నాచౌక్‌లో సోమవారం రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీహెచ్‌వోల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్లగా గత వైసీపీ ప్రభుత్వం వీరికి వేతనాలు పెంచలేదని విమర్శించారు. వీరందరికి మినిమమ్ టైంస్కేల్ అమలు చేయాలని, కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం హెఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ పది నెలల బకాయి ఇన్సెంటివ్స్ హెల్త్‌క్లినిక్స్ అద్దెలు, కరెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ చైర్మన్ డి.దయామణి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా సీహెచ్‌వోలను, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీహెచ్‌వో అసోసియేషన్ నేతలు ప్రియాంక, ప్రేమ్‌కుమార్ పులి, మధుసుధాకర్, ప్రమోద్, రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

జాతీయపతాక రూపశిల్పికి సముచిత గౌరవం

(5వ పేజీ తరువాయి)

పింగళి పాల్గొన్నారు. బాలగంగాధరతిలక్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆయనకు రాజకీయ గురువులు. 1906లో కలకత్తాలో కాంగ్రెస్ సమావేశాల ప్రారంభంలో బ్రిటీష్‌వారి జాతీయ జెండాను, జాతీయ కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించడం చూసి పింగళి ఎంతో కలత చెందేవారు. మన దేశానికి ఒక జాతీయజెండా ఉండాలని సన్నిహితుల వద్ద తరచూ అంటూ ఉండేవారు. 1916లో భారతదేశానికి ఒక జాతీయ జెండా అనే పుస్తకాన్ని పింగళి రచించారు. 1921 మార్చిలో కృష్ణాజిల్లా విజయవాడలో జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మహాత్మాగాంధీకి జాతీయ జెండా ఆవశ్యకతను పింగళి వివరించారు. మహాత్మాగాంధీ సూచనలతో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు, మధ్యలో రాట్నం ఉన్న జాతీయ జెండాను పింగళి వెంకయ్య మూడు గంటల్లోనే తయారు చేసి చూపారు. ఈ సమావేశంలోనే పింగళి రూపొందించిన జెండాను జాతీయ జెండాగా మహాత్మాగాంధీ ప్రకటించి, తీర్మానం కూడా చేయించారు. 1921 ఏప్రిల్ 13న యంగ్ ఇండియా పత్రికలో మహాత్మాగాంధీ మన జాతీయ పతాకం అనే శీర్షికతో ప్రత్యేకవ్యాసం రాసి జాతీయ జెండాను రూపొందించిన పింగళిని కొనియాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలులోకి వచ్చాక త్రివర్ణపతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తించారు. జాతీయ జెండాలోని రాట్నం గుర్తుకు బదులుగా సత్యానికి, ధర్మానికి ప్రతీకగా ఉన్న అశోకచక్రాన్ని ఉంచాలని తీర్మానం చేశారు. 1963 జూలై 4న పింగళి వెంకయ్య పరమపదించారు. ప్రధాన మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి విజయవాడ వచ్చిన సమయంలో గాంధీహిల్‌లోని గ్రంథాలయం హాలులో పింగళి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం పింగళి పేరుతో స్టాంప్‌ను విడుదల చేసింది. ఇలా పలు సందర్భాల్లో పింగళిని స్మరించుకుంటూ వచ్చినా ఆయన సొంత జిల్లాలో ఆయనకు సముచిత గుర్తింపునివ్వడంలో కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది. మచిలీపట్నం వైద్య కళాశాలకు పింగళి పేరును పెట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'భోగరాజు'కు ఎప్పుడు మోక్షం!

వైసీపీ నేతలు ఆడిన రాజకీయ క్రీడలో చరిత్ర స్మరించుకోదగిన మహనీయులు కనుమరుగై పోతున్నారు. ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మచిలీపట్నం ఖ్యాతిని దశదిశలా చాటిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గురించి భవిష్యత్ తరాలకు తెలిపే చిన్నపాటి స్మారక భవనం కూడా ఎక్కడా లేదు. మరోవైపు ఆయన స్థాపించిన ఆంధ్రా బ్యాంకును యూనియన్ బ్యాంకులో విలీనం చేయడంతో పట్టాభి ఆనవాళ్లు పూర్తిగా చెరిపేసినట్టయింది.

పట్టాభి స్మారకంపై రాజకీయ క్రీడ

పట్టాభి పేరు భవిష్యత్తుతరాలు మరచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ లోటును పూడ్చేందుకు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం, మ్యూజియం మచిలీపట్నంలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే తెరపైకి తెచ్చారు. యూబీఐ ఉన్నతస్థాయి అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి రూ.40 కోట్ల వ్యయంతో పట్టాభి స్మారక భవనాన్ని మచిలీపట్నంలో నిర్మాణం చేసేలా ఒప్పించారు. భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన ఎప్పటి నుంచో అధికారులను కోరుతున్నారు. కానీ అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న పేర్ని నాని ఈ ప్రక్రియను అడ్డుకుంటూ వచ్చారు. పట్టాభి స్మారక భవనానికి స్థలం కేటాయించకుండా అదే స్థలాన్ని వైసీపీ కార్యాలయం కోసం కేటాయించడం అప్పట్లో వివాదాస్పదమైంది. ఇప్పటికీ మచిలీపట్నం కార్పొరేషన్ వైసీపీ పాలకుల చేతిలో ఉండటం.. పేర్ని నాని అడ్డుకుంటుండటంతో స్థల కేటాయింపు ప్రక్రియ కొలిక్కి రావడం లేదు.

బాలశౌరి కృషి ప్రశంసనీయం

- ఉండవల్లి అరుణ్‌కుమార్, మాజీ ఎంపీ

మచిలీపట్నం వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెట్టడం ఎంతైనా సముచితం. స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థ సేవలు అందించిన మహనీయుడు పింగళి. ఆయన పేరును ఈ తరానికి పరిచయం చేయడానికి కృషి చేసిన బాలశౌరి ప్రశంసనీయుడు.

నీటి సంఘాల ఎన్నికల నగారా

(5వ పేజీ తరువాయి)

ఉన్నాయి. ఇది కాకుండా ఒక ప్రాజెక్టు కమిటీ ఉంది. దీని ప్రధాన కార్యాలయం నూజివీడులో ఉంది. తూర్పు డెల్టా పరిధిలో 7.39 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో 58వేల ఎకరాల ఆయకట్టు ఏలూరు జిల్లాలో ఉంది. ఈ డెల్టా పరిధిలో 220 సాగునీటి సంఘాలు, 32 డీసీలు ఉన్నాయి. ఈ మొత్తం ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను నవంబరు 13న ప్రచురిస్తారు. 20న నోటిఫికేషన్, 21 నుంచి 23 వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. 24 నుంచి 26 వరకు డీసీలకు, 27 నుంచి 29 వరకు ప్రాజెక్టు కమిటీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్టీఆర్ ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ రెండు జోన్లుగా ఉంది. జోన్-1లో జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామలో సగ భాగం ఉండగా, జోన్-2లో నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామలో మరికొంత భాగం ఉన్నాయి. నీటి సంఘాలకు ఎన్నికైన సభ్యులు నీటి వినియోగ సంఘాల అధ్యక్షులను ఎన్నుకుంటారు. ఈ నీటి వినియోగ సంఘాలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఎన్నుకుంటాయి. ఈ డీసీలన్నీ కలిపి ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటాయి. ఎన్టీఆర్ జిల్లాలో నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి పులిచింతల ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామకృష్ణను నోడల్ అధికారిగా నియమించారు.

రెవెన్యూపై కన్ను

(5వ పేజీ తరువాయి)

నాయకులకు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు ఉద్యోగి కూడా టిడ్కో గృహాలను అమ్ముకున్నారని వదంతులున్నాయి. ఈయన జనసేన జిల్లా నేతల సిఫారసుతో బదిలీపై గుడివాడ వచ్చి ఆర్ఐ సీటు కోసం విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే మున్సిపాల్టీలో ప్రాధాన్యత కలిగిన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ పోస్టును అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరిద్దరికి కాకుండా కొత్తవారికి ఇస్తే మంచిదనే భావన కూటమి నాయకుల్లో వ్యక్తమవుతోంది. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మాత్రం ఆర్ఐ పోస్టు ఎవరికి కేటాయించాలో తెలియక మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.

స్నేహితుల మధ్య ఘర్షణ

- గుండెపోటుతో ఒకరి మృతి



పెడన, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇద్దరు యువకుల మధ్య కొట్లాట వారిలో ఒకరి మృతికి దారితీసింది. ఈ ఘటన ఆదివారం రాత్రి మడక గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పెడన మండలం మడక గ్రామానికి చెందిన పెద్దాడ ఆశీర్వాదం (33) ప్రైవేట్ ట్రావెల్స్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు, అదే గ్రామానికి చెందిన జోగి ఆమోష్‌బాబు (24)ను క్లీనర్‌గా పెట్టుకున్నాడు. అయితే క్లీనర్ ఆమోష్‌బాబు ఇంట్లో డబ్బులు ఇవ్వడం లేదని అతడి తల్లి ఆశీర్వాదంకు ఫిర్యాదు చేసింది. ఆదివారం రాత్రి ఆమోష్‌బాబును ఇంట్లో డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని ఆశీర్వాదం ప్రశ్నించాడు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది. తర్వాత ఆమోష్‌బాబు తన తల్లిదండ్రులను వెంటబెట్టుకుని వెళ్లి ఆశీర్వాదంతో గొడవకు దిగాడు. స్థానికులు నచ్చచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. తర్వాత ఇంటికి వెళ్లిన ఆశీర్వాదంకు రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటు వచ్చింది. రెండేళ్ల క్రితం స్టంట్ వేయించుకున్నాడు. ఆశీర్వాదంను ఆటోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. సీఐ నాగేంద్రప్రసాద్, బంటుమిల్లి ఎస్ఐ గణేష్‌కుమార్‌లు సోమవారం ఉదయం మడక గ్రామం వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆశీర్వాదంకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కలెక్టరేట్ వద్ద వినతిపత్రాలతో గ్రామ సర్పంచ్‌లు

సచివాలయ సిబ్బందిని అనుసంధానం చేయాలి

- సర్పంచ్‌ల సంఘం డిమాండ్

మచిలీపట్నం టౌన్/విజయవాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సరైన పర్యవేక్షణ, నియంత్రణ లేకుండా గందరగోళం చేసిందని, సచివాలయాలను గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి కాగిత గోపాలరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద గోపాలరావు మీడియాతో మాట్లాడారు. ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి ఐదు సచివాలయాలు ఏర్పాటు చేశారని, ఒక్కొక్క సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించారన్నారు. సచివాలయాల్లో ఉద్యోగులు ఎవరి ఆదేశాలు పాటించాలో తెలియకుండా పోయిందన్నారు. సచివాలయ వ్యవస్థ రాజ్యాంగ, చట్ట వ్యతిరేకంగా రూపకల్పన చేశారన్నారు. గ్రామ పంచాయతీల్లోని సచివాలయాలన్నింటిని ఒకే ఒక సచివాలయంగా ఏర్పాటు చేసి పంచాయతీ ఆధీనంలో ఉంచాలన్నారు. రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో ఈ సమస్యపై వినతిపత్రాలు ఇస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబుకు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్‌కళ్యాణ్‌కు వినతిపత్రాలు ఇస్తున్నామన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న పంచాయతీల్లో ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అందులో ఉన్న సిబ్బందిని పంచాయతీకి అనుసంధానం చేయాలని ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోలి వసంతకుమార్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. సిబ్బందిని పంచాయతీలకు అనుసంధానం చేయాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎన్టీఆర్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పంచకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ వద్ద మృతుల బంధువుల ఆందోళన

గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కొండపావులూరు శివారులోని తోకతిప్ప క్వారీ గోతుల్లో నీటమునిగి మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థుల బంధువులు సోమవారం గన్నవరం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులు మృతి చెందారని బంధువులు ఆరోపించారు. కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు దుర్గారావు, వెంకటేష్ రాజ్‌లు స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్ వెళ్లి వస్తూ తోకతిప్ప క్వారీగోతుల్లో ఈత కొట్టేందుకు దిగి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందిన సంగతి తెలిసిందే. పోలీసులు మృతదేహాలను గన్నవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పెద్ద ఎత్తున మృతుల బంధువులు ఆస్పత్రికి చేరుకుని పోస్టుమార్టం చేసేందుకు ఒప్పుకోలేదు. కనీసం సమాచారం కూడా త్వరగా ఇవ్వలేదని తెలిపారు. మరో నాలుగు నెలల్లో చదువు పూర్తి చేసుకుని ఇంటికి వస్తారనుకుంటే ఇలా జరిగిందని బోరున విలపించారు. కళాశాల లోపలకు రానివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి నుంచి స్టేషన్‌కు చేరుకున్నారు. మృతుల బంధువులతో స్టేషన్ ఆవరణ కిక్కిరిసింది. పోలీసులు ఇరువర్గాలతో చర్చలు జరిపారు. అనంతరం ఇద్దరు విద్యార్థుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	138,147, 158
చికెన్ విత్ స్కిన్	266
చికెన్ స్కిన్‌లెస్	276
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 530	

పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలు

పెనమలూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప మునిసిపాలిటీలోని నాలుగు సర్కిళ్లలో పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ భవానీప్రసాద్ తెలిపారు. బృందంలోని సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్ల యజమానుల వివరాలు, పన్నుల వివరాలు, భవనాల ప్లాన్లు, కమర్షియల్ భవనాల లైసెన్సుల వివరాలు నమోదు చేసుకొంటారని తెలిపారు.



యజమానుల వివరాలు సేకరిస్తున్న కమిషనర్

చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం

● చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గత పదేళ్లుగా చెత్త డంపింగ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. చెత్తకారణంగా దుర్గంధం వెదజల్లుతూ, దోమలతో తీవ్ర అనారోగ్యాలకు గురయ్యేవారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో రూ. 54 లక్షలతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపటం పట్ల గన్నవరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. డంపింగ్ యార్డు సమస్యను ఏడేళ్లుగా చూస్తున్నానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కారానికి పలు ప్రయత్నాలు చేశామన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో కొంత ఆలస్యమైందన్నారు. వాహనాన్ని సమష్టిగా ఉపయోగించుకోవాలన్నారు. గన్నవరం రూ.25లక్షలు, కేసరపల్లి రూ.18లక్షలు, బుద్ధవరం రూ.11లక్షల నిధులతో వాహనాన్ని తీసుకు రావటం జరిగిందన్నారు. వాహన ఉపయోగాన్ని చూసి రూరల్ ప్రాంత గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, అధికారులతో మాట్లాడి అక్కడ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. డీపీవో అరుణ, డీఎల్‌పీవో సంపత్ కుమారి, ఎంపీడీవో స్వర్ణలత, సర్పంచ్‌లు నిడమర్తి సౌజన్య, చేబ్రోలు లక్ష్మీ మౌనిక, బడుగు బాలమ్మ, ఉపసర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, నాయకులు దొంతు చిన్న, జూపల్లి సురేష్, మేడేపల్లి రమ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



చెత్త తరలింపు వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, డీపీవో అరుణ

రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కంకిపాడు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పని చేస్తున్నారని ఆయన కుమారుడు బోడె వెంకట్రామ్ అన్నారు. మండలంలోని పునాదిపాడులో రూ. 16 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారని, ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సుదిమళ్ల రవీంద్ర, స్థానిక టీడీపీ నాయకులు మద్దాలి సాయిబాబు, కానరనేని కరుణ, సంజీవరావు, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మల్లినేని భాస్కరరావుకు ఘన నివాళి

పెనమలూరు, అక్టోబరు21(ఆంధ్రజ్యోతి): తానా ఇంటర్నేషనల్ కో- ఆర్డినేటర్ మల్లినేని ఠాగూర్ తండ్రి దివంగత మల్లినేని భాస్కరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులర్పించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై భాస్కరరావు తనయుడు మల్లినేని ఠాగూర్, తల్లి బసవపూర్ణమ్మ, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ పెదవేగి మండల అధ్యక్షుడు బొప్పన సుధ, కోనేరు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



భాస్కరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చింతమనేని ప్రభాకర్, ఠాగూర్

అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు



గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అమరవీరుల త్యాగాలు మరువ లేమని సీపీఐ ఏరియా కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద సోమవారం అమరుడైన చింతపల్లి పాపారావు వర్ధంతి ఈ సందర్భంగా పలు చోట్ల ఉన్న స్థూపాలపై జెండాలను ఎగురవేశారు. నాయకులు కాట్రగడ్డ రామచంద్రజోషి, కట్టివరపు విజయరావు, పెద్దు వెంకటరత్నం నూతక్కి మోహనరావు, రంగారావు, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పోరంకి కృష్ణవేణి విద్యా సంస్థలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలి

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

పెనమలూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడి పనిచేయడ వల్లే మానవుడు అభివృద్ధిలోకి వస్తాడని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. సోమవారం పోరంకి చిగురుపాటి శ్రీకృష్ణవేణి విద్యాసంస్థలు 40వ సంతాలు పూర్తి చేసుకొని లక్షమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది తిరిగి విద్యాసేవకు పునరంకితం అవుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంస్కారం లేని చదువు దండగ అనీ, ఎక్కువగా ఈ రోజుల్లో ఇదే కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో విద్యాసంస్థల గురించి అక్కడక్కడ వస్తున్న వార్తలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. విద్యార్థుల జీవితాల్లో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, రాజ్యసభ సభ్యులు కొనకమేడల రవీంద్ర, ప్రముఖ సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, మండలి బుద్ధప్రసాద్, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, అనుమోలు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



చెత్త వ్యాన్ డ్రైవర్ల అర్ధనగ్న ప్రదర్శన

పెనమలూరు, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి) : తమకు చెల్లించాల్సిన జీతాలు చెల్లించాలంటూ గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న మునిసిపల్ చెత్త వ్యాన్ డ్రైవర్లు సోమవారం అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. యనమలకుదురు లాకుల సెంటర్లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ, అధికారులు కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో మిగిలిన కార్మికులను కలుపుకొని సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌వలి, సురేష్, నాగరాజు, సోనీ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ ఎస్సై -2గా నరసింహమూర్తి

హనుమాన్‌జంక్షన్ / గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్‌జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్సై-2గా సోమవారం నీలిపర్ల లక్ష్మీనరసింహమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్థానిక అభయాంజనేయ స్వామిని దర్శనం చేసుకొని బాధ్యతలు స్వీకరించారు.

గన్నవరం ఎస్సైగా జనార్దన్

స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైగా జనార్దన్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఆయన హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై గన్నవరం వచ్చారు. సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి లోని పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి పురుషోత్తపట్నం ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ పని నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపవరపుగూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.



వడ్డేకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఘనంగా వడ్డే జన్మదిన వేడుకలు

ఉయ్యూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు జన్మదిన వేడుక ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణచంద్రరావు, గౌరవఅధ్యక్షుడు నూకల సాంబశివరావు ఇతర సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

4 నుంచి రెవెన్యూ గ్రామసభలు

ఉయ్యూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో రీసర్వే భూసమస్యల పరిష్కారానికి నవంబరు 4 నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సురేశ్‌కుమార్ తెలిపారు. రీసర్వే రికార్డులు అమలు జరిపిన తర్వాత ఏర్పడిన భూసమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి భూయజమానుల అభ్యంతరాలు స్వీకరించి నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరించి వాటి స్థితిగతులను యజమానులకు తెలియపరచడం గ్రామసభల ఉద్దేశమని తెలిపారు.



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఏపీపీటీడీ కార్మిక పరిషత్ కార్యవర్గం

గన్నవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపోలో ఏపీపీటీడీ కార్మిక పరిషత్ నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటు చేసినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుస్సే నాగ ప్రసాద్ తెలిపారు. అధ్యక్షులుగా జీఎస్ రావు, కార్యదర్శిగా ఏఆర్ శేఖర్, ఉపాధ్యక్షుడిగా కెఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా వైఎస్ఎన్ఎం రావు, ప్రచార కార్యదర్శిగా కేవీడీఎస్ రావు, కోశాధికారిగా ఎస్‌వీఎస్ ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ శివాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. రీజనల్ అధ్యక్షుడు కలపాల నారాయణ కెనడీ, కార్యదర్శి యార్లగడ్డ రమేష్, విజయవాడ డిపో సెక్రటరీ ప్రభాకరరావు, శివశంకరరావు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

గన్నవరం / ఉయ్యూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావాలని స్వతంత్ర్య అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్ అన్నారు. స్థానికంగా ఉన్న పలు విద్యాసంస్థలను సోమవారం సందర్శించి పట్టభద్రుల ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు ఆదంవల్లి సాహెబ్ పాల్గొన్నారు.

● ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజక వర్గంలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు నవంబరు 6వతేదీ వరకు అవకాశం కల్పించినట్టు ఉయ్యూరు ఆర్డీవో వీఎస్ హెలా షారోన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యాభివృద్ధికి లయన్స్ సహకారం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వీరమాచనేని రామబ్రహ్మం అన్నారు. హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీరమాచనేని భావన్నారాయణ జ్ఞాపకార్థం పొణుకు మాదు ఎంపీయూపీ స్కూల్ అభివృద్ధికి చెక్కును అధ్యక్షుడు నారాయణరావు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోపిబాబు, లయన్స్ అధ్యక్షుడు కళ్లేపల్లి నారాయణరావు, వీరమాచనేని ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టాక్స్ క్రేజ్!



● ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీగా పెరిగిన స్టాక్ ఇన్వెస్టర్లు ● 4 లక్షల మందికి పైగా పెట్టుబడులు!

- గతంలో కేవలం లక్షా పాతిక వేలకు మించి లేదు
- కరోనా తర్వాత నుంచి పెరిగిన షేర్ మార్కెట్ పెట్టుబడులు
- స్టాక్ యాప్స్ ప్రవేశంతో విపరీతంగా పెరిగిన పెట్టుబడులు
- దీర్ఘకాలిక పెట్టుబడులపైనే మనవాళ్ల ఆసక్తి
- బ్యాంకింగ్, ఫార్మా, ఆయిల్స్, టైర్స్, టెక్స్‌టైల్స్, సిమెంట్, స్టీల్, డెయిరీలు, ఫుడ్ ఇండస్ట్రీస్‌లో భారీగా పెట్టుబడులు

స్టాక్ మార్కెట్ పట్ల ఉమ్మడి కృష్ణాజిల్లాలో క్రేజ్ పెరిగింది! స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా నుంచి 4 లక్షల మందికిపైగా స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు ఉన్నారంటే ఏ రేంజ్‌లో ఆకర్షితులౌతున్నారో అర్థం చేసుకోవాల్సిందే. విజయవాడ నగరం 2.10 లక్షలతో అగ్రస్థానంలో ఉండగా, కంకిపాడు, మైలవరం, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు, పామర్రు, గన్నవరం, హనుమాన్ జంక్షన్, నున్న, ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాలతో పాటు చిన్న ప్రాంతాలను కూడా కలుపుకుని మరో 1.90 లక్షలమంది ఇన్వెస్టర్లు ఉన్నట్టు తెలుస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారు కూడా స్టాక్ మార్కెట్ పట్ల ఆసక్తి చూపుతున్నారన్నది ఈ గణాంకాలను బట్టి అర్థమౌతోంది. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

కరోనాకు ముందు వరకు ఉమ్మడి జిల్లా పరిధిలో లక్షా పాతిక వేల సంఖ్యలో ఉండే ఇన్వెస్టర్లు (మదుపరులు) అనంతరం కాలంలో అనూహ్యంగా పెరిగిపోయారు. కరోనా తదనంతరం ఏడాది తర్వాత నుంచి స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్లు భారీగా పెరిగాయి. స్టాక్ మార్కెట్ వృద్ధి చెందుతున్నా అపోహల కారణంగా చాలామంది పెట్టుబడులు పెట్టడానికి స్టాక్ మార్కెట్స్ మంచివి కావని భావించటంతో ఇక్కడ ఇన్వెస్టర్ల సంఖ్య పెద్దగా ఉండేది కాదు. దేశీయ స్టాక్ మార్కెట్ నికరంగా పెరుగుతుండటం, స్టాక్స్‌తె ఇన్వెస్ట్‌మెంట్ చేసినవారు భారీ లాభాలను ఆర్జించడంతో క్రమేపీ స్టాక్ మార్కెట్ వైపు అడుగులు పడ్డాయి. బ్యాంకులు, పోస్టాఫీసుల కంటే కూడా ఎక్కువ లాభాలను తెచ్చి పెడుతుండటంతో ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ఒకప్పుడు స్టాక్ మార్కెట్‌ను పర్యవేక్షించే వ్యవస్థలుండేవి కావు. మోసాలు జరిగేవి. సెబీ వచ్చాక పరిస్థితి మారింది. స్టాక్ మార్కెట్‌లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) వచ్చాక నష్టమంటూ ఉండటం లేదు. ఒకవేళ నష్టం వచ్చే పరిస్థితులుంటే ముందుగానే సేఫ్‌జోన్‌లోకి వెళ్లిపోయేలా ఈ సిప్స్ ఉంటున్నాయి. గతంలో ఇందులో పెట్టుబడులు ఎలా పెట్టాలి? ఎలాంటి షేర్లు కొనాలి? వంటి వాటి పట్ల కనీస అవగాహన ఉండేది కాదు. దీంతో స్టాక్ ఏజంట్స్ వ్యవస్థ పుట్టుకొచ్చింది. వీరి సాయంతో స్టాక్ మార్కెట్‌లోకి అడుగు పెట్టడం, వారు సూచించిన షేర్లను కొనటం చేస్తున్నారు. లాభాలు వచ్చినప్పుడు ఏజెంట్లు వీటిని విక్రయిస్తారు. తద్వారా పెట్టుబడిదారులకు లాభాలు వస్తున్నాయి. స్టాక్స్‌లోనే కొత్తగా మ్యూచువల్ ఫండ్స్ అనేవి వచ్చాయి. వీటిలో నష్టాల కంటే లాభాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ వ్యవస్థలో ఫండ్ మేనేజర్ల పర్యవేక్షణలో మ్యూచువల్ ఫండ్స్ సిప్స్ జరుగుతున్నాయి. మ్యూచువల్ ఫండ్స్ ఎక్కువ లాభాలను తెచ్చిపెడుతుండటంతో ఎంతోమంది ఇటువైపు చూస్తున్నారు. ఏడాదిన్నగా లక్షన్నర మందికి ఇన్వెస్టర్లు పెరిగారని స్టాక్ ఏజెంట్లు చెబుతున్నారు. దీనికి కారణం మొబైల్స్, ఏంజల్ వన్ స్టాక్స్, అప్‌స్టాక్స్ ఎం స్టాక్, గ్రో స్టాక్స్, జెరోధా కైట్, ఇండ్ మనీ, ఫైవ్ పైసా వంటి అనేక స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్స్ యాప్స్ అందుబాటులోకి వచ్చాక స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టే వారిసంఖ్య పెరిగిందంటున్నారు. ఈ యాప్స్‌లోనే స్టాక్ ఏజెంట్ సేవలు అందుతున్నాయి. ఎలాంటి షేర్లలో పెట్టుబడులు పెడితే లాభాలొస్తాయి? ఏ షేర్లను కొనవచ్చు? వంటి సలహాలను ఇస్తున్నాయి. ముఖ్యంగా షేర్ల ఎనాలసిస్ ఇస్తున్నాయి. కంపెనీల షేర్లు ఎలా ఉంటున్నాయి? నిలకడతనం, షేర్ల పెరుగుదల వంటివి పట్టికల్లో ఇస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే యాప్‌లో ఉన్న సులభతర ఇంటర్‌ఫేజ్ కారణంగా షేర్లు ఎలా కొనాలో, అమ్మాలో కూడా తెలిసిపోతోంది.



మనవాళ్ల పెట్టుబడులు ఈ షేర్లలోనే..

స్టాక్ మార్కెట్‌లో మనవాళ్లు ఏ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారన్నది చూస్తే ఫార్మా, ఆయిల్, బ్యాంకింగ్, టైర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎక్కువగా పెట్టుబడులు పెడుతున్నారని తెలుస్తోంది. వినియోగించబడే ఉత్పత్తులకు సంబంధించిన కంపెనీల్లో ఎక్కువగా షేర్లు కొంటున్నారని సమాచారం. వినియోగ ఆధారిత కంపెనీలు మంచి లాభాలను సాధిస్తాయన్న నమ్మకంతో పెట్టుబడులు పెడుతున్నారని ఏజెంట్లు చెబుతున్నారు. పాల ఉత్పత్తుల డెయిరీలు, స్టీల్ కర్మాగారాలు, సిమెంట్ పరిశ్రమలు, పెయింట్స్, టెక్స్‌టైల్స్ లెదర్ గూడ్స్ తయారీ కంపెనీల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఏజెంట్లు చెబుతున్నారు.

దీర్ఘకాలిక పెట్టుబడుల వైపే ఆసక్తి



స్టాక్ మార్కెట్‌లో అడుగు పెడుతున్న ఉమ్మడి కృష్ణా జిల్లా వాసులు దీర్ఘకాలిక పెట్టుబడులనే పెడుతున్నారు. దీంట్లో నష్టాలు తక్కువ, లాభాలు ఎక్కువనే ఆసక్తి చూపిస్తున్నారు. స్టాక్ మార్కెట్‌లో రోజు వారీ ట్రేడింగ్ నడుస్తుంది. దీన్ని డైలీ ట్రేడింగ్ అంటారు. రోజూ స్టాక్ మా ర్కెట్ ప్రారంభం కాగానే షేర్లు కొనటం, అదేరోజు మా ర్కెట్ ముగిసే నాటికి అమ్మటం చేస్తుంటారు. అయితే డైలీ ట్రేడింగ్ అనేది జూదం వంటిదని స్టాక్ ఏజెంట్లు చెబుతున్నారు. దీనివల్ల నష్టాలే ఎక్కువని చెబుతున్నా రు. ఇందులో సింహభాగం నష్టాలే చవిచూసే వాళ్లే ఎక్కువ. గతంలో విజయవాడలో పెద్ద సంఖ్యలో డైలీట్రేడింగ్‌కు పాల్పడేవారు. చాలా మంది అంతులేని నష్టాన్ని చవిచూశారు. స్టాక్ మార్కెట్‌పై పూర్తి అవగాహన లేనివారు డైలీ ట్రేడింగ్‌లోకి దిగి నష్టపోయారు. ప్రస్తుతం యాప్స్ అందుబాటులోకి వచ్చాక పరిస్థితి మారింది.

సోదరా.. జాగ్రత్త..!



ఏ రంగంలోనైనా మంచి ఉన్నట్టే చెడు కూడా ఉంటుంది. స్టాక్స్. షేర్స్ వీటి వల్ల లాభాలు ఎలా వస్తాయో నష్టాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. అసలు స్టాక్ మార్కెట్ అంటే ఏమిటి..? షేర్స్ అంటే ఏమిటి..? ఏ షేర్స్‌లో పెడితే లాభాలు వస్తాయి, నష్టాలు ఎక్కడ తక్కువగా ఉంటాయి. అసలు ఎప్పుడు షేర్ కొనాలి.. ఎప్పుడు విక్రయించాలి అనే వాటిపై కూలంకషంగా తెలుసుకోవాలి. తెలిసినవాళ్ల నుంచి నేర్చుకోవాలి. మార్కెట్‌పై పూర్తి అవగాహన వచ్చాక మనపై మనకు నమ్మకం వచ్చాక ఇందులోకి దిగటం మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాకాక ఎలా పడితే అలా కొనేసి నష్టాలొస్తున్నాయని వెనకా ముందు ఆలోచించకుండా నష్టాలకే అమ్ముకుంటే ఈ రంగంలో మనగడ కష్టమని వారు చెబుతున్నారు. కాబట్టి సోదరా బీ కేర్‌ఫుల్.

టీడీపీలోకి వైసీపీ కార్పొరేటర్లు, నేతలు

● పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే ఉమ



టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు, పార్టీ నేతలతో ఎంపీ శివనాథ్

వన్‌టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జగన్ పాలన ప్రజలకే కాదు వైసీపీ నేతలు, కార్యకర్తలకు కూడా విసుగెత్తించిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో 29వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీపతి, 61వ డివిజన్ కార్పొరేటర్ రమాదేవి, 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ సోమవారం తమ అనుచరులతో కలిసి గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ శివనాథ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బొండా ఉమతో కలిసి శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వరదల సమయంలో చంద్రబాబు - వైసీపీ ఎమ్మెల్యే జగన్ వ్యవహారశైలి వైసీపీ నేతలు, కార్యకర్తలు గుర్తించారని, చంద్రబాబు నాయకత్వంలోనే ప్రజలకు మంచి జరుగుతుందని భావించారన్నారు. సెంట్రల్‌లోని వరద ముంపు ప్రాంతాలకు చెందిన ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి టీడీపీలోకి రావటం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విపత్తును ఎదుర్కొని చంద్రబాబు ప్రజలను కాపాడిన తీరు, ఆయన సేవలు ఎంతో ఆదర్శమన్నారు. వైసీపీ నేతలు, చంద్రబాబు సేవలను మెచ్చుకుంటున్నారని, టీడీపీలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారందరినీ పార్టీలోకి చేర్చుకోబోమని, ప్రజా సేవ పట్ల అంకితభావం ఉన్నవారినే చేర్చుకుంటామని స్పష్టం చేశారు. బొప్పన భవకుమార్, మాగంటి నరసింహ చౌదరి, సెంట్రల్ కో-ఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, సొంగా సంజయ్ వర్మ, టీడీపీ మాజీ ఫ్లోర్ లీడర్ ఎర్రుబోతు రమణ పాల్గొన్నారు.

డబ్బులివ్వలేదని భార్య హత్య



చిట్టినగర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): చేసిన అప్పులు తీర్చడానికి డబ్బులివ్వమని భార్యను వేధించిన ఓ వ్యక్తి చివరికి ఆమె ప్రాణాలు తీశాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. పాత రాజరాజేశ్వరిపేట కంసాలిపేటకు చెందిన షేక్ బాజీ అదే ప్రాంతానికి చెందిన నగీనాను వివాహం చేసుకున్నాడు. వారికి తొమ్మిదేళ్ల బాబు ఉన్నాడు. నగీనా సమోసాలు తయారు చేసే కార్ఖానాలో పనిచేస్తోంది. బాజీ మాత్రం పనేమీ చేయకుండా ఖాళీగా తిరుగుతూ అప్పులు చేస్తుంటాడు. ఆ అప్పులను తీర్చడానికి నగీనాను వేధిస్తున్నాడు. ఇందులో భాగంగా 4 రోజుల క్రితం భార్యాభర్తలిద్దరి మధ్య వివాదం జరిగింది. దీంతో ఆమె ఇంటి నుంచి సమీపంలో ఉంటున్న అక్కడ షేక్ సాబీర ఇంటికి వెళ్లిపోయింది. సోమవారం తెల్లవారుజామున 4గంటలకు సమోసాల తయారీ కార్ఖానాకు వెళ్లింది. తిరిగి 7గంటలకు ఇంటికి వెళ్లింది. తర్వాత భర్త బాజీ ఆమెతో గొడవపడి డబ్బులివ్వాలని జుట్టు పట్టుకుని కొట్టాడు. ఈ విషయాన్ని ఆమె ఫోన్ చేసి సాబీరకు చెప్పింది. తాను వస్తున్నానని చెప్పి సాబీర ఆమె ఇంటికి వెళ్లింది. అప్పటికే నగీనా రక్తపు మడుగులో ఉంటుంది. నగీనా తన సోదరి సాబీరకు ఫోన్ చేసిన తర్వాత బాజీ కత్తితో భార్యను నరికాడు. దీంతో ఆమె ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. సాబీర ఫిర్యాదుతో బాజీపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బాజీని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

కారు ఢీకొని ఒకరి మృతి

● మరొకరికి గాయాలు



మృతిచెందిన దేవకరరావు

వన్‌టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉబెర్ మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న విజయవాడ గుణదలలోని విజయనగర్ కాలనీకి చెందిన శీలం దేవకరరావు (55) మరణించారు. విజయవాడ పంజా సెంటర్‌కు చెందిన షేక్ కరీముల్లా (46) అనే మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గుణదలకు చెందిన శీలం జేమ్స్ ఫిర్యాదు మేరకు సూర్యారావు పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శీలం దేవకరరావు తన ఇంటి నుంచి బస్టాండ్‌కు వెళ్లేందుకు రెండు ఉబెర్ మోటార్ సైకిళ్లను బుక్ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి వెళుతున్న అతడిని ఆర్‌ఐవో జంక్షన్ వద్ద ఇన్నోవా కారు డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీకొనటంతో దేవకరరావు కిందపడిపోయాడు. గాయాలైన అతడిని తొలుత ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలోనే మరణించాడు. ఉబెర్ మోటార్ సైకిల్ డ్రైవర్ కరీముల్లాకు గాయాలవటంతో అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దేవకరరావు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు.





గాయపడిన ఉబెర్ డ్రైవర్, ఉబెర్ బైక్‌ను ఢీకొన్న కారు

సస్పెక్ట్ షీటర్ హల్‌చల్

● గంజాయి సేవించి గ్యాంగ్‌తో కలిసి దౌర్జన్యం ● యువకులను చితకబాది బ్లేడ్లతో బెదిరింపు ● ఒకే రోజు మూడు ఫిర్యాదులు



ఘని (ఫైల్ ఫొటో)

పాయకాపురం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పాయకాపురం ప్రకాష్‌నగర్ సెంటర్‌లో ఓ సస్పెక్ట్ షీటర్ తన గ్యాంగ్‌తో కలిసి హల్‌చల్ చేశాడు. గంజాయి మత్తులో అకారణంగా పలువురితో ఘర్షణలు పడి దాడులకు తెగబడ్డాడు. అడ్డొచ్చినవారిని కోసేస్తామంటూ బ్లేడ్లు చూపించి భయభ్రాంతులకు గురిచేశాడు. అతడు, అతడి గ్యాంగ్ అరాచకాలపై ఆదివారం ఒక్కరోజే మూడు ఫిర్యాదులు నున్న పోలీసులకు అందాయంటే సస్పెక్ట్ షీటర్ గ్యాంగ్ చేసిన అరాచకం ఏంటో అర్థమవుతోంది. స్థానిక శాంతినగర్‌కు చెందిన చోటు అనే యువకుడు ప్రకాష్‌నగర్ సెంటర్‌లోని దుర్గాబార్‌లో మద్యం సేవించేందుకు వచ్చాడు. అప్పటికే పూర్తి గంజాయి మత్తులో ఉన్న చోటు మద్యం సేవించేందుకు వచ్చిన పలువురితో ఘర్షణలు పడ్డాడు. ఇద్దరిపై దౌర్జన్యం చేసి మరికొందరితో దురుసుగా ప్రవర్తించడంతో వారు అతడిపై తిరగబడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్లిపోయిన చోటు నున్న రూరల్ పోలీసు స్టేషన్‌లో సస్పెక్ట్ షీటర్‌గా ఉన్న కుండేటి గణేష్ అలియాస్ ఘనిని ప్రకాష్‌నగర్ సెంటర్ తీసుకువచ్చాడు. గంజాయి మత్తులో ఉన్న ఘని నలుగురు అనుచరులతో కలిసి వచ్చి చోటుపై తిరగబడిన వ్యక్తులను పట్టుకుని చావబాదాడు. అడ్డుకునేందుకు వెళ్లిన యువకులకు బ్లేడ్లు చూపించి బెదిరించాడు. దీంతో బాధితులంతా కలిసి విడివిడిగా నున్న రూరల్ పోలీసులకు మూడు ఫిర్యాదులు చేశారు. కాగా తనపై దాడి చేసి బ్లేడ్లతో బెదిరించిన ఘని, చోటు తన వద్ద రూ. 20వేలు నగదు, సెల్‌ఫోన్ లాక్కెళ్లాడని ఓ యువకుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు చోటు, ఘని గ్యాంగ్ కోసం గాలిస్తున్నారు.

'జమిలి'తో రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి దెబ్బ

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

తిరువూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జమిలి ఎన్నికల విధానంలో రాష్ట్రాలు, స్థానిక సంస్థలు తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోతాయని, ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాల హక్కుల్ని కాలరాసే మోదీ ప్రభుత్వం తీసుకున్న జమిలి ఎన్నికల నిర్ణయానికి రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైసీపీలు మద్దతు తెలపడం శోచనీయమన్నారు. ఒకే దేశం, ఒకే రాష్ట్రం, పేరుతో జెమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికల ఖర్చు తగ్గుతుందని, కేంద్ర ప్రభుత్వం చెపుతున్నా వాస్తవంగా ఖర్చులు మరింత పెరుగుతాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలనే డిమాండ్‌తో నవంబరు 8 నుంచి ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించి 15న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన చేస్తామన్నారు. సీపీఎం నేతలు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, మేకల నా గేంద్రప్రసాదు, గుళ్ళపల్లి వెంకటరత్నం, ఆంజనేయులు, కల్యాణ్ పాల్గొన్నారు.

అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహం

విజయవాడ కల్చరల్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం గాంధీనగర్ కౌతాపూర్ణానదం కళావేదికపై జరిగింది. ముఖ్యఅతిథిగా బొండా ఉమ హాజరై ప్రసంగించారు. అమర గాయకుడు ఘంటసాల 25అడుగుల విగ్రహాన్ని నెలకొల్పాలని, తెలుగు జాతిని జాగృత పరిచిన నందమూరి తారక రామారావు, ఘంటసాలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరి కృష్ణానదికి ఇరువైపుల మహనీయుల విగ్రహాలు నెలకొల్పాలన్న కళాకారులు కోరిక సమంజసమేనన్నారు. వారి కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నెరవేర్చేలా కృషిచేస్తానన్నారు. సంస్థ అధ్యక్షుడు కోట వెంకటేశ్వర రెడ్డి, తెలుగు కళావాహిణి అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, కళాభారతి అధ్యక్షుడు శింగంశెట్టి చంద్రశేఖర్, ఎక్స్‌రే రే బోడి ఆంజనేయరాజు, కారుమంచి రాజు, జి.రంగారెడ్డి, కేవీ ప్రసాద్, ముష్టి శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు.

184కే కుప్పకూలిన మేఘాలయ

● రెండోరోజు పట్టుబిగించిన ఆంధ్రా

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మూలపాడు వేదికగా మేఘాలయతో జరుగుతున్న మల్టీడేస్ క్రికెట్ టోర్నీ కల్నల్ సీకే నాయుడు అండర్-23 మ్యాచ్‌లో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోను ఆంధ్ర జట్టు రెండోరోజు పైచేయిగా నిలిచింది. 373/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండోరోజు ఆట ప్రారంభించిన ఆంధ్ర జట్టు 402/3 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. బ్యాటర్ హర్షవర్ధన్ 161 పరుగులతో అజేయంగా నిలిచాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన మేఘాలయ 66.4 ఓవర్లలో 184 పరుగులకు కుప్పకూలింది. ఏపీ బౌలర్ వాసు 54 పరుగులిచ్చి 6 వికెట్లు తీసి మేఘాలయను చావు దెబ్బతీశాడు. ఆ జట్టులో స్వస్తిక్ 49 పరుగులు, కేవిన్ 33 పరుగులే అత్యధికం. దీంతో మేఘాలయ ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఆ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 23/3 పరుగులతో నిలిచింది. ఇన్నింగ్స్ ఓటమి బారి నుంచి మేఘాలయ తప్పించుకోవాలంటే ఇంకా 195 పరుగులు చేయాల్సి ఉంది.

సాధారణ స్థితికి భవానీ ద్వీపం

● ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ



అధికారులతో కలిసి భవానీద్వీపాన్ని పరిశీలిస్తున్న బాలాజీ

ఆంధ్రజ్యోతి-విజయవాడ: వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న భవానీ ఐల్యాండ్‌ను ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ నూకసాని బాలాజీ సోమవారం సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల కారణంగా ద్వీపానికి జరిగిన నష్టాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ద్వీపం పునరుద్ధరణకు సత్వరం తీసుకోవాల్సిన చర్యలను ఏపీటీడీసీ అధికారులు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వరదల్లో చిక్కుకున్న భవానీ ద్వీపం, హరిత బెర్మ్‌పార్క్, బోటింగ్ యూనిట్లను తిరిగి మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావటానికి తాత్కాలికంగా రూ.40లక్షలు, శాశ్వత ప్రాతిపదికన నిర్మించటానికైతే దాదాపుగా రూ.5కోట్ల వరకు ఖర్చవుతుందని చెప్పినట్టు తెలిసింది. కార్తీక మాసంలో రూ.కోటికి పైగా ఆదాయం వస్తుందని, వచ్చే కార్తీక మాసానికల్లా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ ఆతిథ్య సేవలు ఎంతవరకు ఇవ్వగలమో అంతవరకు ప్రయత్నించాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఆర్థిక సమస్యలతో ముడిపడిన వాటికి తక్షణం ప్రభుత్వం సాయం కోరతానన్నారు. భవానీ ఐల్యాండ్, హరిత బెర్మ్ పార్క్‌లను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. చైర్మన్ పరిశీలనలో ఏపీటీడీసీ చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఈశ్వరయ్య, విజయవాడ డివిజినల్ మేనేజర్ చైతన్య పాల్గొన్నారు.



దుర్గగుడి ఈవో ఆధ్వర్యంలో కానుకల లెక్కిస్తున్న సిబ్బంది

దుర్గమ్మ దసరా కానుకల ఆదాయం రూ.9.26 కోట్లు

వన్‌టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ సన్నిధిలో ఇటీవల జరిగిన దసరా మహోత్సవాల్లో భక్తులు సమర్పించిన కానుకలు రూ.9.26 కోట్లు మేరకు నగదు రూపేణ లభించింది. ఈనెల 16, 17న రెండు సార్లు కానుకలను లెక్కించగా సోమవారం మిగిలిన కానుకలను లెక్కించారు. మొత్తంగా మూడు రోజుల లెక్కింపులో నగదు రూపేణ రూ.9,26,97,047 మేరకు కానుకల రూపంలో వచ్చింది. బంగారం 733 గ్రాములు, వెండి 25 కిలోల 705 గ్రాములు వచ్చింది. 523 యుఎస్‌ఏ డాలర్లు, 5 యూరోలు, 1.5 ఓమన్ రియాల్స్, 900 బైసాలు, 35 ఇంగ్లండ్ పౌండ్లు, 20 ఫిజీ డాలర్లు, 116 సౌదీ రియాల్స్, 25 యుఏఈ దీర్హమ్స్, 12 మలేషియా రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 46.5 కువైట్ దీనార్లు, 215 ఆస్ట్రేలియా డాలర్లు, 6 సింగపూర్ డాలర్లు, 27 ఖతార్ రియాల్స్ వచ్చాయి. సోమవారం నాటి లెక్కింపులో రూ.3,05,96,971 రాగా, బంగారం 321 గ్రాములు, వెండి 9 కిలోల 882 గ్రాములు లభించింది. యుఎస్‌ఏ డాలర్లు 168, ఆస్ట్రేలియా డాలర్లు 55, 41.5 కువైట్ దీనార్లు, 27 ఖతార్ రియాల్స్ 5 అరబ్ ఎమిరేట్స్ దీర్హమ్స్, 10 మలేషియా రింగెట్లు, 100 సౌదీ రియాల్స్ లభించాయి.

నెల జీతం అదనంగా ఇవ్వండి

● ఏఐటీయూసీ డిమాండ్

గవర్నర్‌పేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వరదల సమయంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు శ్రమించిన మున్సిపల్ కార్మికులకు ఒక నెల జీతం అదనంగా చెల్లించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు డిమాండ్ చేశారు. బ్రహ్మానందరెడ్డి నగర్ శానిటరీ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని నీట ముంచిన బుడమేరు వరదల్లో పగలు రాత్రి శ్రమించిన కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని, కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఏఐటీయూసీ నగరాధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, నేతలు బుద్దె రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు జెక్కి జేమ్స్, తుపాకుల నాగేశ్వరరావు, ప్రతాప్ పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమా..!

● పలు ప్రాజెక్టులకు ఆర్భాటపు ప్రచారాలు ● రెచ్చిపోతున్న దళారీలు



గంపలగూడెం యార్డులో కోల్డ్‌స్టోరేజి కోసం కేటాయించిన స్థలం

(ఆంధ్రజ్యోతి -తిరువూరు): మెట్టప్రాంతమైన తిరువూరు నియోజకవర్గంలో ప్రకటించిన వివిధ హామీలు నేతల ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజి, మామిడి పరిశోధన కేంద్ర, విత్తనశుద్ధి కర్మాగారం తదితర ప్రాజెక్టులకు సంబంధించి హడావిడిగా ప్రకటనలు గుప్పించారు. అయితే ఆచరణలో మాత్రం శూన్యం అనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ ప్రాతంలో మిర్చి రైతుల సౌకర్యార్థం కోల్డ్‌స్టోరేజి నిర్మాణం హామీలకే పరిమితమైందని రైతాంగం తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తోంది. గతంలో తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గంపలగూడెం మార్కెట్‌యార్డులో కోల్డ్‌స్టోరేజి నిర్మాణం కోసం కొంత స్థలం కేటాయించారు. 2012 సంవత్సరంలో గంపలగూడెం యార్డులో కోల్డ్ స్టోరేజి అంశం తెరపైకి తెచ్చారు. ఇదే సందర్భంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో గంపలగూడెం మండలం తునికిపాడు సమీపంలో కోల్డ్‌స్టోరేజి ఏర్పాటునకు స్థలాన్ని సైతం పరిశీలించారు. కాలక్రమంలో మార్కెట్ కమిటీ, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కోల్డ్‌స్టోరేజి నిర్మాణ ప్రతిపాధనను అటకేక్కించారని రైతులు వాపోతున్నారు. కోల్డ్ స్టోరేజి నిర్మాణానికి 2018లో ప్రతిపాధనలను సైతం సంబంధిత శాఖ ఉన్నాతాధికారులకు పంపించారు. ఈ నియోజకవర్గం పరిధిలో మామిడి సాగు ఎక్కువగా కనిపిస్తోంది. తిరువూరు మండలంలో 2,300 ఎకరాలు, గంపలగూడెంలో 2,200 ఎకరాలు, విస్సన్నపేటలో 14000 ఎకరాలు, ఎకొండూరు 5500 ఎకరాల్లో మామిడి సాగులో ఉంది. ఆ తర్వాత మిర్చి పంటే అత్యధికంగా సాగులో ఉంది. తిరువూరు మండలంలో 2,100ఎకరాలు, గంపలగూడెం మండలంలో 9,400 ఎకరాల్లో, ఎ.కొండూరు మండలంలో 6000 వేల ఎకరాల్లో సాగులో ఉండగా విస్సన్నపేట మండలంలో సుమారు 70 ఎకరాల్లో మిర్చి సాగులో ఉంది. ప్రస్తుతం సన్నచిన్నకారు మిర్చి రైతులు దూర ప్రాంతాల్లో ఉన్న కోల్డ్‌స్టోరేజికి పంటను తరలించడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రై తుల నిస్సాహయతను అసరాగా చేసుకొని మధ్యదళారీలు రైతుల నుంచి తక్కువ ధరకు మిర్చి కొనుగోలు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నా, ఆధర రైతులకు చేరకుండానే ధళారులు తన్నుకుపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంపలగూడెం యార్డులో మిర్చి కోల్డ్ స్టోరేజిని నిర్మిస్తే ఆ ప్రాంత రైతులు పంట దిగుబడిని స్టోరేజీలో నిల్వ ఉంచేందుకు అవకాశం ఉంటుంది. దీనివల్ల గిట్టుబాటు ధరవచ్చినప్పుడు నిల్వ పంటను అమ్ముకుని లాభం పొందే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాంతంలో మిర్చిరైతుల సౌకర్యార్థం కోల్డ్‌స్టోరేజీ నిర్మాణంపై దృష్టిసారించాలని ఈ నియోజకవర్గ మిర్చి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నివేదికలు పంపుతున్నాం

తిరువూరు ఏఎంసీ పరిధిలోని గంపలగూడెం యార్డులో కోల్డ్ స్టోరేజి నిర్మాణానికి మరలా సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నాం. ఏఎంసీ లేదా గతంలో కోల్డ్ స్టోరేజికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. వారిద్వారా కోల్డ్‌స్టోరేజి నిర్మించే ప్రతిపాదనలు సైతం సిద్ధం చేస్తున్నాం. తిరువూరు ఏఎంసీ పరిధిలో రైతుబంధు పథకం అమలులో ఉంది. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఎం.శ్రీనివాసరావు (కార్యదర్శి తిరువూరు ఏఎంసీ)

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	138,147,158
చికెన్ విత్ స్కిన్	266
చికెన్ స్కిన్‌లెస్	276

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 530

మొవ్వ జడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సాయం



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

కూచిపూడి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పూర్వ విద్యార్థులు, ప్రవాస భారతీయులు మొవ్వ జడ్పీ పాఠశాలకు మంచినీటి ఆర్వో ప్లాంట్‌తో పాటు పలు పరికరాలను అందజేశారు. రూ.1.30 లక్షలతో ప్రవాస భారతీయులు మధుకర్, పూర్వ విద్యార్థులు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు. రూ.1.02 లక్షల విలువైన రైస్ కుక్కర్, రూ.40 వేల విలువైన మధ్యాహ్న భోజన కౌంటర్‌ను ప్రవాస భారతీయులు ఏర్పాటు చేశారు. డాక్టర్ తాతినేని గోపాల్, తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు, మండవ నీలవేణి, తాతినేని లీలాకృష్ణ, తాతినేని శరత్, హెచ్ఎం ఎస్.శ్రీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా



ప్రజా సమస్యలపై విజ్ఞాపనలు తీసుకుంటున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : సమస్యలను త్వరితగతిన ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. తాగునీటి, రహదారుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులు అందించారు. గుడ్లవల్లేరు మండలం నక్కవానిపాలెం, చింతగుంట గ్రామాల్లో రహదారుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పంచాయితీరాజ్ అధికారులకు ఫోన్ చేసి రహదారుల నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గుడివాడ మండలం లింగవరం గూడెంలో నివాసాలు లేని చోట అధికారులు రహదారి వేసేందుకు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్య సమస్యపై ప్రత్యేక శ్రద్ధ

తాగునీటితో పాటు పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ పట్టణంలో జఠిలంగా మారిందన్నారు. గత ఐదేళ్లలో మున్సిపాలిటీ వ్యవస్థ అంతా నిర్వీర్యమైందన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న గుడివాడను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎంపీడీవో బి.ఫై విష్ణుప్రసాద్, పబ్లిక్ హెల్త్ డి.ఇ పాండురంగారావు, పారిశుధ్య, రెవెన్యూ విభాగ అధికారులు పాల్గొన్నారు.

రహదారులపై గోవులను వదలకుండా చర్యలు తీసుకోవాలి

గుడివాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : దశాబ్ధాలుగా గుడివాడ పట్టణంలో రహదారులపై గోవులు ఉండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులపై గోవులను వదలకుండా చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. రహదారులపై గోవులను వదిలేయడంతో చెత్తా, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తిని అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. ద్విచక్రవాహనదారులు, ప్రజలు ప్రమాదానికి గురవ్వడానికి కారకులైన గో యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



పెదపూడి వద్ద...



అయ్యంకి అడ్డరోడ్డు వద్ద

చెరువును తలపిస్తున్న కూచిపూడి - చల్లపల్లి ప్రధాన రహదారి

చెరువు కాదు..రహదారే!

● నరకం చూపిస్తున్న కూచిపూడి - చల్లపల్లి ప్రధాన రహదారి ● ప్రమాదాల బారిన వాహనదారులు

ఆంధ్రజ్యోతి-కూచిపూడి : కూచిపూడి - చల్లపల్లి ప్రధాన రహదారి నరకకూపంగా మారింది. ప్రమాదాలు నిత్య కృత్యమయ్యాయి. కనీస మరమ్మతులకు నోచుకోకపోవటంతో వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కొద్దిపాటి వర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి.

అయ్యంకి నుంచి మొ వ్వ న్యాయస్థానం వరకు అడుగడుగునా గోతులే దర్శనమిస్తున్నాయి. అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలో ఏర్పడిన భారీ గుంతల వల్ల బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలు. పెదననగంటి పాలెం, పెదపూడి, కూచిపూడి బస్టాండ్ ప్రాంతం, బార్లపూడి రహదారి, మొవ్వ - కూచిపూడి రహదారులన్ని భారీ గోతులతో చుక్కలు చూపిస్తున్నాయి.

తక్షణమే రహదారి నిర్మాణాన్ని చేపట్టండి



భారీ గోతులతో ప్రజలు ఆసుపత్రి పాలైన సంఘనటలు ఉన్నాయి. యుద్ధప్రాతిపదికన కూచిపూడి - చల్లపల్లి రహదారికి మరమ్మతులు చేపట్టాలి. **- శీలం నారాయణరావు**

నిధులు రాగానే పనులు చేపడతాం

అయ్యంకి నుంచి మొవ్వ కోర్టు వరకు రూ.60 లక్షల నిధులు గతంలో మంజూరయ్యాయి. సకాలంలో పనులు చేపట్టక నిధులు రద్దయ్యాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. నిధు లు మంజూరైన వెంటనే రహదారి మరమ్మతు పనులు చేపడతాం.

- సురేష్ ఆర్ అండ్ బీ జేఈ

ట్రాఫిక్ నియమాలను పాటించాలి

గుడివాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మైనర్లకు ద్విచక్రవాహనాలను యిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని టూటౌన్ ఎస్.ఐ పి.నాగరాజు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఏజీకే సెంటర్‌లో వాహన తనిఖీలు చేశారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహన రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఎస్.ఐ నాగరాజు తెలిపారు. లిపారు.

సెల్ ఫోన్ అప్పగింత

గుడివాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సత్యనారాయణపురానికి చెందిన పళ్లెం శ్రీహరి సుమారు రూ.3 0వేలు విలువ గల స్మార్ట్‌ఫోన్‌ను ఇటీవల పెద ఎరుకపాడు వద్ద పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు ఐ.ఎం.ఈ.ఐ నెంబర్ ద్వారా ట్రేసింగ్ చేశారు.. వాంబే కాలనీకి చెందిన యువకుడు బెజవాడ దిలీప్ వద్ద ఉన్నట్టు గ్రహించారు. అనంతరం ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జమీగొల్వేపల్లి విద్యార్థులు

పామర్రు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 25 నుంచి చిత్తూరు జిల్లా కాణిపాకంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జమీగొల్వేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు టి ఉషారాణి సోమవారం తెలిపారు. జిల్లా స్థాయిలో గుడివాడలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన కె సూర్య, కెధనలక్ష్మి, సిహెచ్ శరణ్య కె.రేష్మశ్రీలతోపాటు బాలుర విభాగం నుంచి కె.శ్రీనివాసరావు ఎంపికయ్యారన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఖో ఖో సంఘం అధ్యక్షుడు మడకా ప్రసాద్, ఎం. సీతారామిరెడ్డి, టీ.ఎస్.ఆర్ ప్రసాద్, పీఈటీ రవిబాబు తదితరులు అభినందించారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో భాగంగా మంగళవారం గుడివాడలోని ఏఎన్నార్ కళాశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. ఈ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి బెంగళూరులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు హాజరై అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.

గోతిలో పడి విరిగిన ట్రాక్టర్ టైర్

గుడివాడ, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రహదారుల పరిస్థితి దారుణంగా ఉంది. గత పాలకుల నిర్లక్ష్యానికి వాహనదారులు ఇబ్బం దులకు గురవుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా ట్రాఫిక్‌ను బస్టాండ్ ఎదురు రహదారికి మార్చారు. భారీ వాహనాల రాకపోకలతో ఉన్న రహదారి కాస్తా గోతులమయంగా మారింది. దీంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. సోమవారం సత్యనారాయణపురంలోని ఐ.ఎం.ఏ హాల్ వద్ద ట్రాక్టర్ ట్రక్ టైర్ ఊడి గోతిలో దిగబడింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ము న్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన గోతులను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.



గుడివడ మీకోసంలో అంతంత మాత్రంగా హాజరైన అధికారులు



పెదపారుపూడిలో అర్జీలను స్వీకరిస్తున్న ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం

మీ కోసంలో పత్తాలేని అధికారులు

గుడివాడ రూరల్, అక్టోబరు 21 : గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు రాకపోవటంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమానికి అధికారులు హాజరు కాకుండా డుమ్మా కొడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. మీకోసం కార్యక్రమానికి ఎవరు వచ్చారో, ఎవరు వెళ్లారో పట్టించుకోవటం లేదనే ధోరణిలో వివిధ శాఖల అధికారులు ప్రవర్తిస్తున్నారు. మీకోసం కార్యక్రమానికి వెళ్తున్నామని ఉన్నతాధికారులకు తెలిపి సొంత పనులు చేసుకుంటున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కలెక్టర్ డీకే బాలాజీ దీనిపై స్పందించి ప్రతి సోమవారం జరిగే మీ కోసం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు సోమవారం మీకోసం దరఖాస్తు ఇవ్వటానికి వెళితే సంబంధిత శాఖల అధికారులు ఉండటం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా ఇరిగేషన్, డ్రెయినేజీ, విద్యుత్ కొన్ని శాఖల అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో కానరాని పరిస్థితి ఏర్పడింది.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో

పెదపారుపూడి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం పెదపారుపూడి మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో మీ కోసం కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలపై పది దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కొన్ని సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించామన్నారు. ఎంపీపీ గోగం సురేష్, తహసీల్దార్ టి.సీతామహాలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మి, ఆయా మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెడన కళాశాలలో జాబ్‌మేళా నేడు : కాగిత

పెడన, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ కూరకు ఫైనాన్షియల్ సర్వీసెస్, విఎస్ఆర్ జ్యూయలరీ, మెడ్‌ప్లస్ ప్రతినిధులు ఇంటర్వ్యూ చేస్తారన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లమో చదివిన అభ్యర్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యువతలో సాహిత్యాభిరుచి పెంపొందిస్తాం



సాహితీమిత్రుల సమావేశంలో మాట్లాడుతున్న వసుధ బసవేశ్వరరావు

గుడివాడ, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : యువతలో సాహిత్యాభిరుచిని పెంపొందించడానికి, కవిత్వ రచన చేయించడానికి కృషి చేస్తున్నామని పట్టణ సాహితీ మిత్రులు సంస్థ కన్వీనర్, కవి వసుధ బసవేశ్వరరావు అన్నారు. సుందరయ్యభవన్‌లో సోమవారం సాహితీ సంస్థల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో ఆదివారం కళాశాలల విద్యార్థులతో, యువకవులతో కలిసి సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సీనియర్ కవులు కవితలు వినిపించడంతో పాటు కొత్త కవులకు కవిత్వంపై అవగాహన కల్పిస్తామన్నారు. మార్గదర్శక సూత్రాలను శిక్షణ రూపంలో తెలుపుతామన్నారు.

సాహిత్యపరంగా గుడివాడకు ఉన్న ప్రాధాన్యతను పునరుద్ధరించేలా కృషి చేస్తామన్నారు. మరిన్ని వివరాల కావలసిన వారు సెల్ నెం. 94908 32787కు సంప్రదించాలని కోరారు. ఈ నెల 27వ తేదీన ఆరుద్ర శతజయంతి సభను స్థానిక ఏ.జీ.కే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వసుధ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ సంస్థల ప్రతినిధులు లంకా సురేంద్ర, కృష్ణకిషోర్, పీటర్, కొమ్ముల సురేష్, అవిర్నేని వెంకటేశ్వరరావు, బి.వి శ్రీనివాస్, యలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బొడ్డపాడులో సీసీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

పల్లెల అభివృద్ధే కూటమి లక్ష్యం

తోట్లవల్లూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పల్లెల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బొడ్డపాడులో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ. 40 లక్షల నిర్మించే నూతన సీసీ రహదారులను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్‌లతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగానే పల్లెపండుగ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన నిధులు రూ. 24 కోట్లతో 398 సీసీ రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు భూమిపూజలు నిర్వహించనున్నామన్నారు. మరో తొంభై రోజుల్లో రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వీరాభిమాని ఇస్మాయిల్ మృతి

బంటుమిల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వీరాభిమాని ఎండి ఇస్మాయిల్(75) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపానితెలియజేశారు. ఇస్మాయిల్ కుమారుడు ఎండి నజీర్ పెడన నియోజకవర్గ మైనారిటీ కార్యనిర్వహణ కార్యదర్శి. నియోజకవర్గంలోని పలు మైనారిటీ సంస్థల నాయకులు, మండల పార్టీ కన్వీనర్ కూనపరెడ్డి వీరబాబు, మండల పార్టీ కార్యదర్శి కాశీ, ముస్లిం పెద్దలు ఇస్మాయిల్ భౌతికకాయానికి అర్పించారు.

పాముకాటుతో ఒకరి మృతి

బంటుమిల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగన్నచెరువు గ్రామానికి చెందిన జగతాడి గంగాజలం(36) పాముకాటు గురై చికిత్స పొందుతూ మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈనెల 18వ తేదీ శుక్రవారం ఇంటిలో నిద్రిస్తుండగా పాము కరిచింది. గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు స్థానికంగా ప్రాథమిక చికిత్స చేయించుకుని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండురోజులు మృ త్యువుతో పోరాడిన అనంతరం ఆదివారం రాత్రి మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం నిశ్చయమైంది. డబ్బు అందక వివాహ గడువు మార్చినట్లు సమాచారం. కొన్ని వారాల్లో వివాహం జరగనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	138, 147, 158
చికెన్ విత్ స్కిన్	266
చికెన్ స్కిన్‌లెస్	276

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.530



అక్విడెక్ట్‌ను తాకిన వరద

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగార్జున సాగర్ నుంచి భారీగా నీరు విడుదల కావటంతో ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు ప్రస్తుతం 2 లక్షల 20 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. వరద నీరు అక్విడెక్ట్‌ను తాకింది. కృష్ణానది తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు సూచించారు.



రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ దుర్గావాణి



గోతుల రహదారిని పరిశీలిస్తున్న డీఈ సురేష్‌బాబు

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మోపిదేవి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నూరు శాతం సీసీ రోడ్లతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ రావి దుర్గావాణి తెలిపారు. పల్లె పండుగలో భాగంగా సోమవార ఉత్తరచిరువోలులంక గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంజూరయ్యాయని తెలిపారు. సర్పంచ్ చింతా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నడకుదుటి జనసీకుమారి, మండల టీడీపీ అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు, పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు, కిరణ్, పంచాయతీ కార్యదర్శి కె.రామకోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణానికి అంచనాలు

మోపిదేవి : మోపిదేవి నుంచి పెదకళ్లేపల్లి వరకు జిల్లా పరిషత్ రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందిస్తున్నట్లు పంచాయతీరాజ్ డీఈ పి.సురేష్‌బాబు తెలిపారు. "అడుగుకో గొయ్యి ఆదమరిస్తే అంతేనోయి" ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై స్పందించి సోమవారం డీఈ రోడ్డును పరిశీలించారు. మోపిదేవి నుంచి రావివారిపాలెం వెళ్లే రహదారిని ఆయన పరిశీలించారు. మోపిదేవి, రావివారిపాలెం, బోడగుంట, వెంకటాపురం నుంచి పెదకళ్లేపల్లి వరకు ఏడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందిస్తున్నట్లు లిపారు. పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫణి ఉన్నారు.

వీఆర్వో గణేశ్వరరావుకు సత్కారం

పెడన, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : బల్లిపర్రు వీఆర్వో కె.గణేశ్వరరావును గూడూరు మండలం కప్పలదొడ్డికి బదిలీ చేశారు. బదిలీపై వెళుతున్న గణేశ్వరరావును సోమవారం బల్లిపర్రు సచివాలయంలో ఉద్యోగులు ఘనంగా స న్మానించారు. జనసేన పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ జోగి వెంకటరమణ, ప్రస్తుత సర్పంచ్ జోగి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వీఆర్వో గణేశ్వరరావును సత్కరిస్తున్న ఉద్యోగులు



నీటమునిగి కుళ్లిపోయిన వరి నాట్లను చూపుతున్న మందపాకల రైతులు



వెంకట్రామ్‌కు కుళ్లిన వరి దుబ్బులను చూపిస్తున్న వక్కపట్లవారిపాలెం రైతులు

నష్టపోయాం.. ప్రభుత్వం ఆదుకోవాలి

• ముంపుతో కుళ్లిపోయిన వరినాట్లు • మందపాకల గ్రామ రైతుల వేడుకోలు

కోడూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పొలాలు ముంపునకు గురై పంట నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని మందపాకల గ్రామ రైతులు కోరుతున్నారు. మందపాకల శివారు చింతకోళ్ల రోడ్డు సమీపంలో ర త్నకోడు నుంచి సుమారు 300 ఎకరాల్లో వేసిన వరినాట్లు మునిగాయన్నారు. రెండోసారి కూడా వేసిన నాట్లు మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రత్నకోడు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీరు దిగువన రత్నకోడు అవుట్‌ఫాల్ గేట్లు పాడై సముద్రంలోకి నీరు వెళ్లకుండా పంట పొలాల్లో చేరుతుందని, దాని కారణంగా నీటమునుగుతున్నాయని తెలిపారు. రత్నకోడు నుంచి వచ్చే మురుగు కాలువకు రెండు అవుట్ ఫాల్ గేట్ల నిర్మాణం చేపడితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి కృషి

నాగాయలంక : పంట పొలాల ముంపు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నట్లు ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. భావదేవరపల్లి, కమ్మనమోలు, వక్కపట్లవారిపాలెం, గుల్లలమోద గ్రామాల్లో ముంపునకు గురైన పొలాలనుఇరిగేషన్ ఏఈ పొన్నూరు రవితేజ, ఆర్‌సీ ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ముంపు సమస్య నివారణకు నాలుగో నెంబర్ పంట కాలువ కింద యూటీ నిర్మించాలని రైతులు కోరారు. గుండం డ్రైనేజీపై వంతెన నిర్మించాలని కోరారు. పెద ఏటిమొగలో కాల్వలో జంగిల్ తొలగించాలని రైతులు కోరారు. భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు (చంటి), నాగాయలంక ఉపసర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నాని), బండ్రెడ్డి మల్లిఖార్జునరావు, బోనం పాపారావు, ఆయా గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాముకాటుతో ఒకరి మృతి

బంటుమిల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగన్నచె రువు గ్రామానికి చెందిన జగతాడి గంగాజలం(36) పాముకాటు గురై చికిత్స పొందుతూ మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈనెల 18వ తేదీ శుక్రవారం ఇంటిలో నిద్రిస్తుండగా పాము కరిచింది. గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు స్థానికంగా ప్రాథమిక చికిత్స చేయించుకుని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండురోజులు మృ త్యువుతో పోరాడిన అనంతరం ఆదివారం రాత్రి మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం నిశ్చయమైంది. డబ్బు అందక వివాహ గడువు మార్చినట్లు సమాచారం. కొన్ని వారాల్లో వివాహం జరగనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

పెడన కళాశాలలో నేడు జాబ్ మేళా : కాగిత

పెడన, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు.

టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్, కూరకు ఫైనాన్షియల్ సర్వీసెస్, వివిఎస్ఆర్ జ్యూయలరీ, మెడ్‌ప్లస్ ప్రతినిధులు ఇంటర్వ్యూ చేస్తారన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లమో చదివిన అభ్యర్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జెట్టీలు ఏర్పాటు చేయాలి : లకనం

నాగాయలంక, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగాయలంక, ఏటిమొగ గ్రామాల్లో చేపల బోట్లు నిలుపు చేసుకోవటానికి వీలుగా జెట్టీలు నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాగాయలంకలోని పడవల రేవును పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జెట్టీ లేకపోవటంతో వల్ల నాగాయలంక, ఏటిమొగ గ్రామాల్లోని మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కృష్ణానదికి ఉధృతంగా వస్తున్న వరదల కారణంగా తరచూ విలువైన బోట్లు, వలలు కొట్టుకుపోయి ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలశౌరి సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. మత్స్య సహకార సంఘం డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి, స్థానిక మత్స్యకార సంఘాల నాయకులు కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ఘంటసాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయురాలు డిఎల్.వి.బిజిలి రాణి ఆర్థిక సహకారంతో లెక్కలు స్టడీ మెటీరియల్ అందజేశారు. మొత్తం 26 మంది విద్యార్థులకు హెచ్‌ఎం తమ్మన వేణుగోపాలరావు చేతులమీదుగా వీటిని అందజేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలని వినతి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లిలో అంగన్‌వాడీ, ఉర్దూ స్కూల్, లేడీస్ హాస్టల్ , సంతబజారు, రైతుబజార్ సమీపంలోని మద్యం షాపును తొలగించాలని సీపీఎం కోరారు. ఈ మేరకు బందరు ఆర్డీవో కె.స్వాతికి వినతి పత్రం సమర్పించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆర్డీవోను సీపీఎం నాయకులు, మూడో వార్డు పెద్దలు యడ్ల రాము, మధు, సత్తార్, ఎం.నాగేశ్వరరావు, ఎండీ మస్తాన్, టి.రాజా కలిసి వినతిపత్రం సమర్పించారు.

రెగ్యులర్ పశువైద్యుడిని నియమించాలి

ఘంటసాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల పశువైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని రైతులు కోరారు. ఈ మేరకు సోమవారం ఘంటసాల ఎంపీడీవో డి.సుబ్బారావుకు పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్రెపాటి సు రేష్ ఆధ్వర్యంలో పలువురు రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. రెగ్యులర్ వైద్యులు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. డి.ఆర్.కోటేశ్వరరావు, చెన్నకేశవరావు, బండి అర్జునరావు, వేమూరి సంధ్యారాణి, వేమూరి సురేష్, భలే రాజేష్ సంతకాలు చేశారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఘంటసాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. సీపీఎం మండల ఎనిమిదో మహాసభ బలే రమేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. మండల పార్టీ కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు నివేదికను ప్రవేశ పెట్టారు. కంచర్ల నాగరాజు జెండాను ఎగురవేశారు. వాకా రామచంద్రరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వీరాభిమాని ఇస్మాయిల్ మృతి

బంటుమిల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వీరాభిమాని ఎండి ఇస్మాయిల్(75) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపానితెలియజేశారు. ఇస్మాయిల్ కుమారుడు ఎండి నజీర్ పెడన నియోజకవర్గ మైనారిటీ కార్యనిర్వహణ కార్యదర్శి. నియోజకవర్గంలోని పలు మైనారిటీ సంస్థల నాయకులు, మండల పార్టీ కన్వీనర్ కూనపరెడ్డి వీరబాబు, మండల పార్టీ కార్యదర్శి కాశీ, ముస్లిం పెద్దలు ఇస్మాయిల్ భౌతికకాయానికి అర్పించారు.

పూరిల్లు దగ్ధం

చల్లపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన సంఘటన నారాయణరావు నగర్‌లో సోమవారం జరిగింది. దివ్యాంగుడైన సోమన వెంకన్నకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మంటలను అదుపుచేసి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అవనిగడ్డ అగ్నిమాపక సిబ్బంది మంటలు పూర్తిగా ఆర్పివేశారు. బాధితుడు కట్టుబట్టలతో మిగిలాడు.

రీ సర్వే గ్రామసభలపై అవగాహన

గూడూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని తహసీల్దార్ రాజ్యలక్ష్మి అన్నారు. కోకనారాయణపాలెంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో మూడు అర్జీలు వచ్చాయి. సర్పంచ్ బండి అంజిలీకుమారి, మండల సర్వేయర్ మురళీకృష్ణ, వీఆర్వో పినిశెట్టి కాకుళే శ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఉమాసాయిరామ్, చోడగం భిక్షాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందాశ్రమంలో అన్నదానం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం రాజుపేటలోని ఆనందాశ్రమంలో సోమవారం యాదవ సంఘ నాయకుడు పల్లపాటి వెంకట్రావు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్. రామకృష్ణ, వై. సత్యనారాయణ, ఎస్. సూర్యప్రకాష్, మహేష్, తిరుమలాదేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.